303387

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS



ఆంధ్రపత్రిక



FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ ఆదివారం 11—10—1970 Regd. H. No. 506 THE ANDHRA PAIRIKA సంపుటి 57 సంచిక 187 10 పుటలు 15 పైసలు

రాష్ట్రపతి పై అభిశంసన తీర్మానం ప్రతిపాదనకు ఎస్.ఎస్.పి. పథకాలిక

వివిధ పార్టీలకు మంత్రాంగం సమర్పణ

ఉత్తరప్రదేశ్ వ్యవహారంలో శ్రీ గిరి రాజ్యాంగబద్ధంగా వ్యవహరించలేదని ఆరోపణ

న్యూఢిల్లీ, అక్టోబరు 10 :

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని అభిశంసించేందుకు పార్లమెంటులో ప్రతిపాదించదలచిన ఒక తీర్మానం ముసాయిదాను సంయుక్త సోషలిస్టుపార్టీ వివిధ పార్టీలకు పంపింది.

ఈ తీర్మానాన్ని ఎస్.ఎస్.పి. సభ్యుడు శ్రీ మధులిమాయే పంపారు. రాజ్యాంగ, వ్యాయశాస్త్రం ప్రకారం యు.పి. పరిస్థితిని గురించి రాష్ట్రపతి నిష్పక్షపాతంగా పరిశీలించకుండా గవర్నరు సమర్పించిన అయోగ్యమైన నివేదిక ఆధారంగా కేంద్ర మంత్రివర్గం తీసుకున్న అక్రమ నిర్ణయానికి ఆమోదముద్ర (రబ్బర్ స్టాంప్) వేశారని యీ తీర్మానంలో పేర్కొన్నారు.

రాష్ట్రప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకొనటానికి, విధాన సభను సస్పెండ్ చేయడానికికూడా రాష్ట్రపతి తమ అసాధారణ, అత్యవసర అధికారాలను వినియోగించుకున్నారని, యీ విధంగా ఆయన రాజ్యాంగ రక్షణకు సంబంధించి ప్రజలకు చేసిన ప్రతిజ్ఞను అందులోను విదేశ పర్యటనలో ఉండగా— భంగం చేశారని పేర్కొన్నారు.

రాజ్యాంగబద్ధమైన ప్రతిష్టంభనను కృత్రిమంగా సృష్టించి, రాష్ట్రంలో రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వాన్ని [illegible] పర్యవసానాలకు రాష్ట్రపతికి వివేచన సమర్పించారని గవర్నర్ పై యీ తీర్మానంలో ఆరోపించారు అది అసమంజసమైనది, దురుద్దేశపూరితమైనది మాత్రమే కాక, రాజ్యాంగాన్నీ.

పార్లమెంట్ సభ్యులలో సహా కొందరు వ్యక్తులు అనుభవించే అదనపు ప్రయోజనాలు వారి జీతాలకన్నా ఎంతో హెచ్చుగా వుంటున్నవనీ, అందువల్ల ఆదాయంపై కన్నా ఖర్చుపై పరిమితి విధించాలన్న తమ పార్టీ కోరికను ఆయన పురస్కరించారు.

మైసూరు విధానసభ ముందు సత్యాగ్రహం

తమ పార్టీ ప్రారంభించిన భూమి వినోబా నోద్యమాన్ని, మరి కొన్ని కోరికలను మైసూరు ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడానికి అక్టోబరు 12 న తాము, మరి కొందరు రాష్ట్ర పార్టీ నాయకులు విధాన సౌధం ముందు సత్యాగ్రహం జరపగలమని శ్రీనిగా, పార్లమెంట్ సభ్యుడు శ్రీ జి. ఎం. పటేల్ తెలియజేశారు.

భూమి వినోబానోద్యమ సందర్భంగా దేశమంతటా సుమారు రెండు లక్షలమంది సత్యాగ్రహం చేశారని, అందులో లక్షమంది అరెస్టు కావడం అరవైవేల మందికి శిక్ష పడడం జరిగిందని శ్రీ నిగా తెలిపారు. [illegible] 15 వేల ఎకరాల భూమిని ఆక్రమించుకోవడం జరిగిందని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో ఎరువులు, చక్కెర పరిశ్రమలు

హైదరాబాద్, అక్టోబరు 10 : ఆంధ్రప్రదేశ్‌లో ఎరువుల పరిశ్రమను సెప్టెంబరు 17 నుంచి మరి ఆరునెలలపాటు ప్రజోపయోగకరమైన పబ్లిక్‌గా గవర్నరు ప్రకటించారు.

అలాగే సెప్టెంబరు 23 నుంచి డిటసేటర్ల తయారీ పరిశ్రమను, చక్కెర పరిశ్రమను కూడా ఆరునెలలపాటు ప్రజోపయోగకరమైన పబ్లిక్‌గా గవర్నరు ప్రకటించారు.



లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా న్యూఢిల్లీలో "లాల్ బహదూర్ శాస్త్రి మెమోరియల్" ఆధ్వర్యాన వెంకట్పబడిన గ్రంథాలయానికి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎ. ఎస్. రూ ప్రారంభోత్సవం చేశారు. పడివైపున రెండవవారు శ్రీమతి శాస్త్రి.

కృష్ణాజిల్లా అంతటా తెరిపిలేని వర్షం

విజయవాడ, అక్టోబరు 10 : గత రెండు రోజులుగా విజయవాడలోను, కృష్ణాజిల్లాలో అంతటా వర్షం కురుస్తున్నది. నేర్పరు నీటి కాలువల్ని మూసి వేయబడ్డాయి. కాలవలు పొర్లిపోయి పైరులను ముంచి వేయకుండా అధికారులు యీ జాగ్రత్త చర్యలీసుకున్నట్లు కృష్ణా సెంట్రల్ డెల్టా ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు శ్రీ శివరామప్రసాద్ తెలియజేస్తున్నారు.

కృష్ణాజిల్లాలో కంతటికి దివి సీమలోని పులిగడ్డలో ఎక్కువ వర్షపాతం రికార్డు అయింది. ఈ ఉదయం 6 గంటలతో అంతమయిన గత 24 గంటలలోను అక్కడ 108 మిల్లీమీటర్ల వర్షం రికార్డు అయింది. బందరులో 75 మిల్లీమీటర్లు పామర్రులో 45 మిల్లీమీటర్లు గంపిడులో 50 మిల్లీమీటర్లు రికార్డు అయింది. విజయవాడలో 36 మిల్లీమీటర్ల వర్షపాతం రికార్డు అయింది.

ఈ వర్షమే పైరులకు కొంత దెబ్బ. ఇకా కురిస్తే పైరు పూర్తిగా మునిగిపోయి కాపాడ కాగలమని రైతులు అధికారులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

విజయవాడలో నిన్న ఉదయం నుండి ఆగకుండా వర్షం కురుస్తూనే వుంది. ఈ ఉదయం 11 గంటలకు గాని కొంత తెరపి యివ్వలేదు. రోడ్లు ఎక్కడ చూచినా నీళ్లు నిలిచి వున్నాయి. పల్లపు ప్రాంతాల మోకాలు లోతు నీరు నిలిచి వుంది.

—:o:—

వరద పీడితులకు గృహాలు

రఘుపారిశ్రామికుల పథకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 10 : [illegible] వరదలలో ఈమధ్య సంభవించిన నష్టాలు ప్రమాదంలో గృహవసతులు కోల్పోయిన వారికి ఇళ్లు గోడలు, ఇంకిరేకులతో ఒకే గది ఉండేవారికి కనీసం నూరు నిర్మించాలని రఘుపారిశ్రామికులు వరద బాధితుల సహాయసంఘంవారు నిర్ణయించారు.

ఈ సంఘం అధ్యక్షులు శ్రీ బి. హెచ్.వి. కె. రాజు ఈనిర్ణయాన్ని అమలుపరిశ్రమమంత్రి శ్రీ జి. సి. వెంకన్నకు తెలియజేశారు.

ఈ వసతుల నిర్మాణానికి అనువగు స్థలాన్ని తగిన సౌకర్యాలతో సమకూర్చడానికి మున్సిపల్ స్పెషల్ ఆఫీసరు అంగీకరించారని కూడా వారు తెలియజేశారు.

వీరి కృషిని మంత్రి అభినందిస్తూ, రఘుపారిశ్రామికులందరూ తగురీతినిసహాయపడాలని కోరారు.

—:o:—

యు. పి. లో శ్రీ సింగ్ ఎన్నిక

సంస్థాకాంగ్రెస్ కార్యవర్గం సంతృప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 10 :

ఉత్తరప్రదేశ్ శాసనసభలోని అయిదు పార్టీలు ఒకవాయకుని ఎన్నికను, యు.పి. లో సుస్థిర, అభ్యుదయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి రంగాన్ని సిద్ధం చేసినందుకు సంతృప్తిని వ్యక్తం చేస్తూ కార్యవర్గం ఒక తీర్మానం చేసింది.

ఈ ప్రతిపక్షాల చర్యను కార్యవర్గం అభినందిస్తూ, శ్రీ టి.ఎన్. సింగ్ సేవారతిని [illegible]

విద్యార్థుల విభాగం ఏర్పాటు

ప్రత్యేకంగా విద్యార్థులవిభాగాన్ని ఏర్పాటు చేయాలని సంస్థా కాంగ్రెసు కార్యవర్గం నిశ్చయించింది. విద్యార్థుల నుంచి వచ్చిన అభ్యర్థనపై యీ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీవారు.

పార్టీని పటిష్టం చేయడాన్ని గురించి తర్కించేందుకు, కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు వివిధ రాష్ట్రాల విభాగాలను విడిగా కేంద్ర నాయకులు సమావేశపరుస్తారని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్‌అలీ చెప్పారు.

గోపాలరెడ్డిని వెనుకకు పిలిపించాలి: గురుపాదస్వామి విజ్ఞప్తి

బెంగుళూరు, అక్టోబర్ 10 :

ఉత్తరప్రదేశ్ గవర్నర్ డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, రాజ్యాంగం నిర్దేశించిన విధులను నెరవేర్చలేక పోయారు గనుక ఆయనను వెంటనే పిలవాలని, సంస్థాకాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుడు, రాజ్యసభలో ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి నేడు కోరారు.

నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అయన పై విధంగా కోరారు.

కేంద్రంచే నామినేట్ చేయబడిన ఒక ఏజంటు ప్రజలచే ఎన్నుకొనబడిన శాసన సభను త్రోసిరాజని రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించినందుకు గవర్నరు పదవిని కోల్పోవాలా అక్కర్లేదా అన్న విషయాన్ని గురించి దేశంలోని అన్ని రాజకీయ పక్షాలు కొత్తగా పునఃపరిశీలన జరపాలని ఆయన చెప్పారు.

ఉత్తరప్రదేశ్ గవర్నర్‌ను వెనుక్కు పిలవాలన్న తమ కోరికను గురించి పత్రికలిస్తూ, శ్రీ ధర్మవీర గవర్నర్‌గా కొనసాగడం పట్ల పశ్చిమ బెంగాల్‌లో ప్రజాభిప్రాయం వ్యతిరేకమైనప్పుడు ఆయనను వెనుక్కు పిలిచిన విషయాన్ని ఆయన పేర్కొన్నారు.

ఈ సంఘటనలన్నీ దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థ త్వరితంగా పతనమవుతున్నదని శ్రీ గురుపాదస్వామి అన్నారు.

కేంద్ర ప్రభుత్వం బుద్ధి పూర్వకంగా కుట్ర చేసి ఈ పరిస్థితిని సృష్టించిందని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న బందిపోటు రాజకీయాలకు ఉత్తరప్రదేశ్ గవర్నర్, రాష్ట్రపతి ఎర అయిపోయారని, ఆయన అన్నారు.

గవర్నర్లు, వలస పాలకులేలేని ఈ రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ఏజెంట్ల మాత్రలుగా వుండాలా, లేక రాజ్యాంగం తమపై వుంచిన బాధ్యతల కర్తవ్యాలను నెరవేర్చాలా అన్న సమస్య, ఉత్తరప్రదేశ్‌పరిస్థితి వల్లనుత్పన్నమైనదని, ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రపతి పాత్రను గురించి పత్రికలిస్తూ ఏ రాష్ట్రంలోనైనా రాజ్యాంగ యంత్రాంగం భగ్నమైతే, యంత్రాంగం భగ్నమైందో లేదో స్వయంగా తెల్సుకోవాలని రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరచబడి, శ్రీ గురుపాదస్వామి అన్నారు. సోవియట్ యూనియన్‌లో పర్యటిస్తున్న శ్రీ వి. వి. గిరికి ఉత్తర ప్రదేశ్ పరిస్థితి పరిశీలించే అవకాశమే లేదని, కేవలం బాధితులే సంతకం చేశారని శ్రీ గురుపాదస్వామి పేర్కొన్నారు.

తమ రాజకీయ ప్రత్యర్థుల పై యుద్ధానికి అన్ని ఆయుధాలను ఉపయోగించాలనే ఆతృతతో, అన్ని ప్రజాస్వామిక సంప్రదాయాలను, ప్రమాణాలను ప్రధాని త్రోసిరాజంటున్నారని ఆయన విమర్శించారు.

—:o:—

నిక్సన్ ప్రణాళికపై రష్యా విమర్శ

మాస్కో, అక్టోబరు 10 : ఇండోచైనాలో పోరునిరమణను అమెరికా అధ్యక్షుడు నిక్సన్ చేసిన ప్రతిపాదన కేవలం మాటలు చెప్పి తప్పించుకోవడం తప్ప మరొకటి కాదని, సోవియట్ యూనియన్ నేడు పేర్కొన్నది.

కమ్యూనిస్టు పార్టీ వార్తాపత్రిక ప్రావ్దాలో ప్రచురించబడిన సంపాదకీయంలో ఈ విషయం పేర్కొనబడింది.

శ్రీ నిక్సన్ ప్రతిపాదించిన పోరు నిరమణ ప్రణాళిక, "ఇండోచైనాలో అమెరికా జోక్యాన్ని వ్యాయబద్ధం చేయడానికి, కొనసాగించడానికి ఉద్దేశించిన అందు మాత్రాలతో కూడుకొని వున్నది" అని ప్రావ్దా విమర్శించింది.

భూమి సేకరణకు కోపడవలసిందే: 13 గురు ప్రయాణీకులు గల్లంతు

4 మృత దేహాలు లభ్యం : కర్నూలు జిల్లా సంగమేశ్వరం సమీపాన దుర్ఘటన

హైదరాబాద్, సెప్టెంబర్ 10 :

ఈ నెల 7 వ తేదీ 24 మంది ప్రయాణీకులను తీసుకొని పోతున్న ఒడివ కర్నూలు జిల్లా సంగమేశ్వరం గ్రామం సమీపాన భవానాసి నదిలో తల్కిందులైంది.

ప్రయాణీకులలో 7 గురు మరణించగా వడ్డుకు ఈదుకు వచ్చారని, పదిమంచి నాలుగు వ్యక్తిదేహాలు వెలికితీయబడినవి, వేడెక్కడ అధికార పూర్వకంగా వార్త అందింది. మిగిలిన 13 మందికోసం నది దిగువ ప్రాంతాల్లో పోలీసులు గాలిస్తున్నారు

—:o:—

బ్రిటన్‌లో గ్రోమికో పర్యటన

లండన్, అక్టోబరు 10 : అక్టోబరు 26 నుండి 29వ తేదీ వరకు సోవియట్ యూనియన్ విదేశాంగ మంత్రి శ్రీ గ్రోమికో బ్రిటన్ పర్యటించనున్నారని విదేశాంగ శాఖ నేడు ప్రకటించింది.

అమెరికా అధ్యక్షుడు శ్రీ నిక్సన్ చేసిన ఇండోచైనా శాంతి ప్రతిపాదనలు, మధ్యఆసియా స్థితి గురించి శ్రీ గ్రోమికో బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ హీథ్‌తో చర్చలుజరుపగలరని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ధాన్య రూపంలో పన్నుల చెల్లింపు

సత్తెనపల్లి సభలో రెవిన్యూమంత్రి సూచన

సత్తెనపల్లి, అక్టోబరు 10

పన్నులు కట్టడానికి డబ్బు లేకపోతే ధాన్యం ఎందుకు తీసుకోరో (ప్రభుత్వాని) రైతులు అడిగాలి అని రెవిన్యూమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి యిక్కడ కోరారు.

రైతులు చేదోడుగా ఉంటే రైతాంగం సమస్యలు పరిష్కరిస్తామని, పెట్టుబడులు రద్దు చేస్తామని పేర్కొన్నారు. జాయింటు పట్టాలను విభజించవలసిన అవసరాలను వివరించారు. రైతు యువకులు నాయకత్వం వహించినందే కష్టాలు గట్టెక్కగలవన్నారు. ప్రతి తాలూకాలోను రైతు సదస్సులు ఏర్పాటు చేయవలసిందిగా సూచించారు.

ఆక్రమ సాగుకు ప్రయత్నించవద్దని రైతులకు శ్రీ తిమ్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. రైతుల బాధల నివృత్తికి ప్రయత్నిస్తున్నామన్నారు.

సత్తెనపల్లి జూనియర్ కళాశాలలో నాగార్జునసాగర్ ఆయకట్టు రైతుల సదస్సుకు మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ఆరె వీరారెడ్డి, గణపా రామస్వామి రెడ్డి, వానిలా, గోపాలకృష్ణయ్య, తాటికూరు వెంకటపతి ప్రసంగించారు.

బ్యాంకుల ద్వారా రైతులకు యితోధికంగా ఋణసౌకర్యం సమకూర్చాలన్నారు.

వీలయినంతవరకు రైతులకు తోడ్పడుతుని జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం, సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ పి.సత్యనారాయణలు పేర్కొన్నారు.

ఆహ్వానసంఘం తరపున శ్రీ టి. ఎస్. కృష్ణమందం విందిచ్చారు. [illegible] సమర్పించారు.

జరిగిన సభ కూడా జరిగింది. జరిగిన సభలో మంత్రి శ్రీ తిమ్మారెడ్డి ప్రసంగించారు.

అమెరికా అధ్యక్షుడు శ్రీ రిచర్డ్ నిక్సన్ గౌరవార్థం అక్టోబర్ 9 న బ్రిటిష్ ప్రధాని ఎడ్వర్డ్ హీత్ ఏర్పాటుచేసిన విందుకు బ్రిటిష్ రాణి ఎలిజబెత్ విచ్చేసినప్పుడు శ్రీ నిక్సన్, రాణికి స్వాగతం చెబుతున్న చిత్రం

రష్యా రచయితకు నోబెల్ బహుమతి

సోవియట్ రచయితల సంఘం ఖండన

మాస్కో, అక్టోబరు 10: రష్యన్ రచయిత అలెగ్జాండర్‌సోల్జెనిట్సిన్‌కు నోబెల్ బహుమతి ఇవ్వడాన్ని సోవియట్ యూనియన్ రచయితల సంఘం ఖండిస్తూ, రాజకీయ దృష్టితోనే యీ బహుమతి ఇవ్వడం జరిగిందని పేర్కొంది.

ఆ సోల్జెనిట్సిన్‌ను రష్యా రచయితల సంఘం నుంచి గత ఏడాది తొలగించారు

సోవియట్ ప్రభుత్వ వార్తాపత్రిక ఇజ్వెస్తియా కూడా ఇదే విధమైన ఆరోపణ చేసింది.

అయితే సోల్జెనిట్సిన్ నోబెల్ బహుమతిని అంగీకరించడాన్ని గురించి గాని, ఆ బహుమతి స్వీకారానికై ఆయనను స్టాక్‌హోమ్‌కు వెళ్లడానికి అనుమతి ఇవ్వడాన్ని గురించి గాని యీ పత్రిక ఏమీ పేర్కొనలేదు.

పాణుల వాసత్వ లక్షణాలు నిరయించేమరొక పదార్థం సృష్టి

జపాన్ శాస్త్రవేత్తల బృందం ప్రతిభ

టోక్యో, అక్టోబరు 10 : ప్రాణికోటి హారత్వపు లక్షణాలను నిర్ణయించే మరొక పదార్థాన్ని ఒక రకపు రైబో న్యూక్లిక్ ఆసిడ్(ఆర్. ఎన్.ఎ)ను రసాయనికంగా సంయోగీకరణ చేయడంలో జపాన్ శాస్త్రవేత్తల బృందం విజయం సాధించింది..

టోక్యోలో ప్రస్తుతం జరుగుతున్న జపాన్ 43వ జీవరసాయన శాస్త్ర కాంగ్రెస్ సభలో ఒసాకా విశ్వవిద్యాలయానికి చెందిన ఈ శాస్త్రవేత్తల బృందం ఈ విషయాన్ని ప్రకటించింది. డాక్టర్ కుమారి ఇయికోఒట్సుకా ఈ బృందానికి నాయకురాలు.

డాక్టర్ ఒట్సుకా ఒసాకా విశ్వవిద్యాలయంలో లెక్చరర్‌గా పని చేస్తున్నారు.

బ్రూవ్‌ఖా ఆర్. ఎన్. ఎ. (టి. ఆర్. ఎన్. ఎ) యొక్క అనుబంధ పదార్థాన్ని డాక్టర్ ఒట్సుకా తయారు చేశారు. కారియర్ ఆర్.-ఎన్ ఎ. అనే పేరుగల ఈ పదార్థం మనిషిజీవకణంలోని ఏదియో ఆసిడ్‌తో కలసి ప్రొటీన్ ఉత్పత్తి చేస్తుంది. ఈ శాస్త్రవేత్తల బృందం తయారు చేసిన పదార్థం ఏదియో ఆసిడ్‌కు కుటుంబంలోని అనైన్‌తో కలుస్తుంది గనుక దానికి అనైన్ టి. ఆర్. ఎన్. ఎ అని పేరు పెట్టబడింది.

అమెరికాలోని నిస్కాన్సిన్ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న భారతీయుడైన డాక్టర్ హర్‌గోబింద్ ఖొరానా గత జూన్‌లో టి ఆర్ఎన్ న్యూక్లిక్ ఆసిడ్ (టి. ఎన్. ఎ)ను కృత్రిమంగా సృష్టించడంతో విజయం సాధించినవారు. డాక్టర్ ఖొరానా మూడు న్యూక్లియోటైడ్‌లను సంధానపరిచినట్లు వెల్లడయినది.

భవిష్యత్తు జపాన్ శాస్త్రవేత్తలు, అరుదైన న్యూక్లియోటైడ్లను, అని సూచించిన జీవాణువులలో ఏ విధంగా ఉంటాయో అవి ఎలా ఆకేరడం అనుసంధానం చేయగలరు. ఈ విధంగా చేయగలగడం యిదే మొదటిసారి అని వారు చెప్పారు.

డాక్టర్ ఒట్సుకా 1963 67 సంవత్సరాలలో అమెరికాలో డాక్టర్ ఖొరానాతో చదువుకున్నారు. రెండు న్యూక్లియోటైడ్లను సింథటిక్ ఆసిడ్ సహాయంతో అనుసంధానపరచి చెప్పారు. అయితే ప్రతి న్యూక్లియోటైడ్‌కు ఒక్క భాగస్థాయి మాత్రమే కలిగివుండడం మూడు న్యూక్లియోటైడ్లను వేరుచేయడం సాధ్యం కాలేదు.

అయితే ఒక న్యూక్లియోటైడ్‌కు, దానిలో నాలుగు ఉప్పు పరిణతి పదార్థంగాని కృత్రిమంగా సింథటిక్‌ఆసిడ్ ప్రారంభించిన పరిణామంతోటే బృందం ఎలాగు సాధించగలదు ఈ కార్యక్రమం సాధ్యమైనదని డాక్టర్ ఒట్సుకా నిరూపించారు.

వరంగల్‌లో మంచినీటి పరిస్థితి మెరుగుదల

కొత్త గొట్టాల ఏర్పాటు కార్యక్రమం

(స్వకీయ విలేకరి)

వరంగల్, అక్టోబరు 10 : వరంగల్ నగరానికి మంచినీటిని సరఫరాచేసే ధర్మసాగరంచెరువు ఈసారి నీటితో నిండింది. సుమారు 40 అడుగుల నీరు భరించగల ఈ విశాలమైన సరస్సులో ఇప్పుడు 35 అడుగులనీరున్నది.

చెరువునీరు, గొట్టపుబావులు,రంధ్రపుబావుల నీరు కలిపి రోజుకు 10 లక్షలు గ్యాలనులంగా ఇటీవలవరకు విడుదల చేయబడుతున్న నీరు ఇప్పుడు రోజుకు 25 లక్షల గ్యాలనులు విడుదల చేస్తున్నారు. బావులనీటిని (ఉప్పునీరుకనక)నిలుపుచేశారు. రోజు ఉదయ సాయంకాలాలో గంటపూరాసేపు నీరు వదలుతున్నారు. నీటికొరతవలన ప్రెషర్‌తక్కువగలయిండ్లలోనికి నీరురాకపోవటం వలన నీరులలో ఆడుగునుంచి మూడు అడుగుల లోతువరకు త్రవ్వబడిన గోతులు పూడ్చివేయబడినవి.

ఏడులోతరంగుశాలాపైపులున్నచోట 10 అంగుళాలు, 9 అంగుళాలున్నచోట 12 అంగుళాలుగల పైపులను వేయుటే పథకం అమలు ప్రారంభించారు. ఇందువల్ల ఏడుగొట్టాలకిక్కిరించి ఇంద కనెక్షనులవల్ల నీరు అందకపోయిన అవస్థ మెరుగుపడుతుంది. ఒక సంవత్సరంలోగా ఈ పైపుల బదిలీ చేసేపని నగరం అంతటా పూర్తి కాగలదని, ఇందుకోసం ప్రభుత్వం అయిదులక్షలు అదనంగా మంజూరు చేశారని ప్రజారోగ్యశాఖ అధికారి ఒకరు చెప్పారు.

సమగ్ర నీటి సరఫరా పథకం క్రింద పట్టణ రంగశాలు,నేటి, పీమాబాద్‌లోనిర్మించబడిన వాటర్ టాంకులనుండి అయా పేటలకు నీరు వదలే కార్యక్రమం ఏడు గొట్టాలు వేసే పనిపూర్తికాగానే ప్రారంభంకాగలదనితెలుస్తున్నది.

కావలెను

రేడియో సేల్సు ఏజంట్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. వివరములకు స్వంత చిరునామా వ్రాసిన పోస్టు కవరుతో వ్రాయండి. ఆంధ్రాఎలెక్ట్రానిక్స్, లక్ష్మీటా.స్ సమీపము, విజయవాడ—2.

ట్రైయినింగ్

రేడియోమెకానిక్స్, టెలిఫోను, నైట్రోలైట్& సిగ్నలర్సు A. S. M. లాగా ఉద్యోగములకు ట్రైనింగ్ఇవ్వబడును వివరములకు రు.1-00 M.O.తో 2చోట్లనుండిఅప్లికేషనులుపొందండి. I. T. T. College (Recognised) 4/19th, Brodipet, Guntur-2. or 14/69H No Nandyal, Karnool(Dt)

సూపరింటెండింగ్ ఇంజినీరు వారి కార్యాలయము

రహదార్లు భవనముల శాఖ

నేషనల్ హైవేసర్కిలు, గుంటూరు. 4

టెండరు నోటీసు నెంబరు 5/70—70 తేది. 28—8—70

సవరణ

పనిపేరు :—

1. జాతీయ రహదారి నెంబరు 5 మద్రాసు కలకత్తారోడ్డు గుంటూరు వద్ద బైపాసు మీద రైల్వే వోవరు బ్రిడ్జికి అప్రోచిరోడ్లు నిర్మాణము.
2. జాతీయ రహదారి నెంబరు 9 హైదరాబాదు విజయవాడరోడ్డు మైలు 77/8 లోని వంతెన నిర్మాణము.
3. జాతీయ రహదారి నెంబరు 3 హైదరాబాదు విజయవాడరోడ్డు మైలు 77/8 లోని వంతెనకు అప్రోచిరోడ్డు నిర్మాణము.

టెండర్లు తీసికొనుటకు పెడిగించిన గడువు తేది:—31—10—70 3 గంటల వరకు.

టెండరు షెడ్యూలులు కొరకు దరఖాస్తులు పంపుకొనుటకు పెడిగించిన తేదీ15—10—70 5 గం.ల వరకు.

టెండరు షెడ్యూలుల ఇచ్చుటకు నిర్ణయించిన తేది 22—10—70 నుండి 27—10—70 వరకు.

ఇతర వివరములలో మార్పులేదు.

(సం.) టి శ్రీనివాసమొదలి,
సూపరింటెండింగు ఇంజినీరు,
రహదార్లు భవనములు శాఖ,
నేషనల్ హైవేసర్కిల్,
గుంటూరు—4.

టెక్నికల్ ట్రైనింగ్

టెలిపోన్, టెలిగ్రాఫ్, వైర్లెస్ ఆపరేటరులఉద్యోగములకు ట్రేడుట్రైనింగు పొందుటకుఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయుము. 60రు. వరకు స్కాలర్‌షిప్పు గ్రాంటుచేయబడినది. B. T.& T. T. College Guntur-2 (Govt. Regd)

రేడియో ఇంజనీరింగులో గవర్నమెంటు సర్టిఫికేట్ పరీక్షకు డిప్లొమాకోర్సులకు ఇచ్చే పన్న కలవు. గవర్నమెంటు వారిచే (regd) అయినది. వివరములకు : 55పై. పంపుట వలన ప్రటక్ రేడియో ట్రైనింగ్ సెంటర్ దర్బార్ గిపోరు, విజయవాడ—2

జ్యోతిషము

శ్రీ బాలాజీజోస్యం ప్రశ్న 12 నెలల జాతకము రు. 2/- వివాహములు 3 రు.2- వి.వి.సి.ఫాక్టి ఆదవము. పూర్తి పేరు, మహూరువదయము. జాబు వ్రాసినవేది, పేరు తెలిపిన చాలును. హనుమాన్ జ్యోతిషాలయము 2వ లైను, వల్లూరివారితోట, గుంటూరు-2

సూపరింటెండింగు ఇంజినీరువారి కార్యాలయం

రహదార్లు భవనముల శాఖ

నేషనల్ హైవేసర్కిలు, గుంటూరు. 4

టిట్ టెండరు నోటీసు నెం. 4/70—71 తేది. 28—7—70 మరియు సవరణ నెం. 306/ఎ1/70 ది 16—9—70నకు

సవరణ

పనిపేరు:—నెల్లూరు జిల్లాలో జాతీయ రహదారి నెంబరు 5 మద్రాసు కలకత్తా రోడ్డు మైలు 87/7—8 లో కండలేరు మీద వంతెన నిర్మాణము.

టెండర్లు తీసుకొనుటకు పెడిగించినగడువు తేది:—31—10—70 మ. 3గంటలవరకు

టెండరు షెడ్యూలులు కొరకు దరఖాస్తులు పంపుకొనుటకు పెడిగించిన తేది:—15—10—70. సా. 5 గం.వరకు.

టెండరు షెడ్యూలులు ఇచ్చుటకు నిర్ణయించిన తేదీలు:—22—10—70 నుండి 27—10—70 వరకు.

ఇతర వివరములలో మార్పులేదు.

(సం.) టి. శ్రీనివాసమొదలి
సూపరింటెండింగు ఇంజినీరు,
రహదార్లు భవనములు శాఖ,
నేషనల్ హైవేసర్కిల్, గుంటూరు—4.

సూయజ్ వద్ద రాకెట్ కేంద్రాలు

రష్యా నిర్మించినట్లు తమవద్ద సాక్ష్యం కలదని అమెరికా విదేశాంగమంత్రి ప్రకటన

వాషింగ్టన్, అక్టోబర్ 10:

కాల్వల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి సూయజ్ కాల్వ వెంబడి రాకెట్ కేంద్రాలను నిర్మించడంలోను, నిర్వహించడంలోను ఈజిప్టుకు రష్యన్లు సహాయపడుతున్నట్లు అమెరికా నమ్మిస్తున్నదని అమెరికా విదేశాంగమంత్రి విలియమ్ రోజర్స్ చెప్పారు.

రోజర్స్ నిన్న ఇక్కడ జరిపిన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఎథ్యోపియాలో శాంతి చర్చలు పునః ప్రారంభం కాగలవని ఇప్పటికీ తాము ఆశిస్తున్నామని అన్నారు.

వచ్చేవారం న్యూయార్క్‌లో సమితి కార్యాలయంలో తాను సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రిగ్రోమికోను కలుసుకున్నప్పుడు సూయజ్ రంగంలో రాకెట్ కేంద్రాల సమస్యను ప్రస్తావించగలనని రోజర్స్ తెలిపారు.

సూయజ్ రంగంలో కాల్పుల విరమణ ఉల్లంఘనల గురించి తాను గ్రోమికోకు ఆధారాలు చూపగలనని, ఎథ్యోపియాలో రష్యా రాకెట్ జోక్యం పట్ల అమెరికా అసంతృప్తితోవున్నదని ఆయన అన్నారు.

ఇంబో—చైనా సమస్యను ప్రస్తావించి నిక్సన్ చేసిన కొత్త ప్రతిపాదనలకు కమూనిస్టులు తగిన సమాధానం ఇవ్వగలరని తాము ఆశిస్తున్నామన్నారు.

పారాబ్యాన్ని ఇరుమించి చర్చలకు సిద్ధం కావలసినదుపాయం వచ్చినదని, ఈ విషయాన్ని ఉత్తర వియత్నాంకు తెలుపుతామని రోజర్స్ పేర్కొన్నారు.

ఇజ్రేల్‌కు అణ్వస్త్రాలు

లండన్ పత్రిక వెల్లడి

లండన్, అక్టోబర్ 10 : ఇజ్రేల్ అణ్వస్త్రాలను, అణ్వాయుధాలను ప్రయోగించే బాంబర్లను సమకూర్చుకున్నట్లు తెలియవచ్చినదని లండన్ పత్రిక ఈవెనింగ్ స్టాండర్డ్ వెల్లడించింది.

ఆరబ్బుల చేతిలో వోడిపోవడం జరిగితే ఇజ్రేల్ అణ్వస్త్రాలను ప్రయోగించగలదని, ఈ కారణంగానే ఎథ్యోపియాలో జాగ్రత్తగా వల్లబరచాలని రష్యా కృషిచేస్తున్నదని ఈ పత్రిక వ్రాసినది.

వాటోకు అందిన గూఢచార సమాచారాన్నిబట్టి, ఇజ్రేల్ అణుశస్త్రాస్త్రాల కార్యకలాపాలనుబట్టి, విదేశాలనుంచి శాస్త్రీయ పరికరాలను దిగుమతి చేసుకోవడాన్నిబట్టి ఇజ్రేలుకు అణ్వస్త్రాలు కలవన్న నమ్మకం బలపడుతున్నదని ఈ పత్రిక పేర్కొన్నది.

ఈ పత్రిక ప్రకటించిన వ్యాసంపై వ్యాఖ్యానించడానికి బ్రిటిష్ విదేశాంగ శాఖ కార్యాలయం అధికారులు నిరాకరించారు.

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సప్లయి

ఈ నెల 24న నిక్సన్‌తో యాహ్యాఖాన్ చర్చలు

రావల్పిండి, అక్టోబర్ 10 : 1965లో భారత—పాకిస్తాన్‌ల మధ్య జరిగిన యుద్ధం తరువాత ఆయుధాల విక్రయంపై ఆంక్షలు విధించినప్పటికీ అమెరికా ప్రభుత్వం పాకిస్తానుకు పరిమితంగా ఆయుధ పరికరాలు విక్రయించడానికి సంసిద్ధత తెలిపినట్టు విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు.

భారత—పాకిస్తాన్ సరిహద్దు సంఘర్షణ ముందు పాకిస్తాన్‌కు అమెరికా అందజేసిన రక్షణపరికరాలలో పోయిన వాటిని భర్తీ చేయడానికి అమెరికా సంసిద్ధత తెలిపింది. ఈ ప్రతిపాదన షరతులపై త్వరలో చర్చలు జరగ గలవని విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

ఈ చర్చలు జరిగేవరకు ఏ రకం పరికరాలు, ఎంత మేరకు సప్లయి అయ్యేదీ చెప్పలేమని ఆయన అన్నారు.

అధ్యక్షుడు యాహ్యాఖాన్ అక్టోబర్ 24న వాషింగ్టన్‌లో సందర్శించినప్పుడు అధ్యక్షుడు నిక్సన్‌లో ఈ విషయమై చర్చలు జరుపవచ్చునని ఆయన చెప్పారు.

అఖిల భారత హిందూ మహాసభ కేంద్ర కార్యవర్గం

న్యూఢిల్లీ, అక్టోబరు 10 : అఖిలభారత హిందూ మహాసభ అధ్యక్షులు శ్రీ బ్రజనారాయణ బ్రజేష్, కొత్త కార్యవర్గం ఎన్నిక అగువరకు పనిచేయడానికి అయిదుగురు సభ్యులను కేంద్ర కార్యవర్గ సభ్యులుగా నియమించారు. వారి పేర్లు ఇవి: శ్రీయుతులు సత్యకామేజీ, గ్యాన్ చంద్రజీ నేత్రయజ్ఞదత్తశర్మ, నారాయణసింగ్ జీ అల్వీలా, హరిశంకర్‌జీ దోలియా.

44 మంది ప్రయాణీకులుగల ఇరాన్ విమానం అటకాయింపు

టెహరాన్, అక్టోబరు 10: 44 మంది ప్రయాణీకులతో టెహరాన్‌నుంచి అలాదన్, కువైట్ వెడుతున్న బోయింగ్ 727 విమానం నేడు అటకాయించబడి బాగ్దాద్ తరలింపబడినట్లు ఇరాన్ విమానయాన్ సంస్థ ప్రకటించింది.

ఇరాన్ విమాన సంస్థకు చెందిన ఈ విమానం బాగ్దాద్‌కు క్షేమంగా చేరిందని, ప్రయాణీకులంతా క్షేమంగా వున్నారని ఆ ప్రకటన తెలిపింది.

విమానం సంబంధిత అధికారులు చేయడానికి విదేశాంగ మంత్రిత్వశాఖ బాగ్దాద్‌లోని ఇరాన్ దౌత్య కార్యాలయంలో సంప్రదించినట్లు ప్రభుత్వ వర్గాల వారు చెప్పారు.

ఇరాన్‌ఎయిర్ బోయింగ్ 757 విమానాన్ని అటకాయించి బాగ్దాద్‌కు మళ్లించిన ముగ్గురు ఇరాకీయన్ పౌరులను ఇరాక్ అధికారులు నిర్బంధంలోకి తీసుకున్నారని విమానం అటాడన్‌కు తరిగి వస్తుందని టెహరాన్‌లో ప్రభుత్వాధికారులు ప్రకటించారు.

'నిక్సన్ బల ప్రదర్శన' చైనా వ్యాఖ్య

హాంకాంగ్, అక్టోబరు 10 : పశ్చిమ యూరప్‌లో అమెరికా అధ్యక్షుడు నిక్సన్ ఇటీవల చేసిన పర్యటన ఆయన ప్రదర్శన అంటిందని, పశ్చిమాసియాలో అమెరికా పరిస్థితి క్షీణిస్తున్న సమయంలో నిక్సన్ ఈ పర్యటన పెట్టుకున్నారని నవ చైనా వార్తాసంస్థ వర్ణించింది.

ముఖ్యంగా పాలస్తీనా గెరిల్లాల పై దాడి జోర్డాన్‌ను అమెరికా రెచ్చగొట్టిందని కనీ అలీ తన ప్రయత్నంలో త్వరలోనే విఫలమైందని పశ్చిమాసియాను పంచుకోవడానికి రష్యా, అమెరికాలు చేస్తున్న ప్రయత్నాలు కూడా విఫలమైనవని చైనా పేర్కొన్నది.



ఒంగోలు జిల్లా, గిద్దలూరులో జరిగిన గాంధి జయంతి సభలో కేంద్ర కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ప్రసంగిస్తున్న దృశ్యం

రాష్ట్ర చెరుకు సలహా సంఘం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 10 : ఆంధ్రప్రదేశ్ చెరుకుసలహా సంఘాన్ని రాష్ట్ర నిపుణులు మూడేళ్ల పదవీ కాలానికి ఏర్పాటు చేశారు. దీనిలోని సభ్యులు వీరు :

వ్యవసాయ మంత్రి, పరిశ్రమల మంత్రి, సహకార మంత్రి, వ్యవసాయ శాఖ డైరెక్టరు, ఎస్సెల్ఏపీయో చెరుకు కమిషనర్, పరిశ్రమల శాఖ డైరెక్టరు, సహకార సంఘాల రిజిస్ట్రారు.

శ్రీయుతులు ఆర్. వి. జి. కె. రంగారావు, సాగి సీతారామరాజు ఎమ్. బి. పి. సత్యనారాయణరావు, ఎం. పార్థసారథి ప్రసాద్, ఎం. సీతారామరావు, హైదర్ రజా, బి. ఎన్. జయసింహ (చక్కెర ఫ్యాక్టరీల ప్రతినిధులు).

శ్రీ ఎం. ఎ. రామచంద్రారెడ్డి, శ్రీ చిట్టూరి వెంకటేశ్వరరావు (కండసారి మిల్లులు)

శ్రీయుతులు తమ్మనేని చిరంజీవిరావు, వి. పాల వెళ్లి, ఎన్. వి. సోమరాజు, కంటాముక్కల బుచ్చిరాయుడు, కొమ్మారెడ్డి సూర్యనారాయణ, పుట్టగుంట ఆంజనేయులు, పి. నరసింహారెడ్డి (చెరుకు ఉత్పత్తిదారులు)

ఈ సలహా సంఘానికి వ్యవసాయ మంత్రి ఎక్—అఫీషియో చైర్మన్‌గా వుంటారు. అయిన లేనప్పుడు పరిశ్రమల మంత్రి, అయిన లేనప్పుడు సహకార శాఖా మంత్రి అధ్యక్షత వహిస్తారు. ఈ ముగ్గురు మంత్రులు లేనప్పుడు వ్యవసాయ మంత్రి నామినేట్ చేయగల సభ్యుడు అధ్యక్షత వహిస్తారు.

ఈ సలహా సంఘం పదవీకాలం మూడేళ్లు. ఈలోగా, అవసరమని భావిస్తే, ప్రభుత్వం దీనిని రద్దు చేసే అధికారాన్ని కలిగివుంది.

నిరిష్ట కార్యక్రమాలకే సహకారబుణాల వినియోగం

కొమరోలు ఫిర్కా పాదయాత్రలో శాసనమండలి అధ్యక్షుని విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

గిద్దలూరు, అక్టోబరు 10 : గ్రామీణులు పరపతి సంస్థలనుండి తీసికొన్న ఋణాలను, నిర్దిష్ట కార్యాలకే వినియోగించుకోవాలని, ఋణాలు సకాలంలో తీర్చకపోతే ఆ సంస్థలు పరిదేగా పని యడాలని, ప్రజలు పంచాయతీలకు చెల్లించవలసిన పన్నులు బకాయిలు లేకుండా చెల్లిస్తేనే గ్రామాలకు ఆమోదమైతే కార్యాలు కొన్ని అయినా పరిపూర్తి కాగలవని, శాసన మండలి అధ్యక్షులు శ్రీ పి. రంగారెడ్డి కొమరోలు ఫిర్కా పాదయాత్రలో రెడ్డిచర్లలో జరిగిన సభలో పేర్కొన్నారు. సర్పంచ్ శ్రీ ఆర్. వేంకటేశ్వరరాజు ఆగంతులకు స్వాగతం పలికారు.

పాదయాత్రలో శాసన సభ్యులు శ్రీ డి. పాండురంగారెడ్డి, సమితి అధ్యక్షులు శ్రీ ఎం. భాస్కరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ శ్రీ ఇ. వెంచిరెడ్డి, ఎం. సరసింహులు నివేదించిన సమస్యల పరిష్కారానికి తాము కృషి చేయగలమని బృందంవారు చెప్పారు.

సొదలకుంట్లపల్లె చేరుకుని హరిజనవాడను సందర్శించారు. సర్పంచ్ సి. హెచ్. రోశిరెడ్డి, జి. ఇయ్యన్నరెడ్డి స్వాగతం చెప్పారు. సమితి అధ్యక్షులు మాట్లాడుతూ పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి తగు సహకారం విధులకవని, గ్రామస్థులే స్వయంగా నిర్మించుకోవాలని, ఎప్పటికీ ప్రైమరీ స్కూల్ విషయమై కృషిచేస్తామని చెప్పారు.

పేడచ, ద్వారకి చర్ల గ్రామంచేరుకొని గ్రామస్థుల కోర్కెలకు ఉచితరీతిని సమాధానం చెప్పారు. రాజుపాలెం సర్పంచ్, ఎస్. రంగారెడ్డి, బృందం వారి రాకవల్ల హర్షంవెల్లిబుచ్చి తమ గ్రామపుటభివృద్ధిని, అవసరాల్ని వివరించారు.

ఇడుపుకుల్లు గ్రామ ప్రజలు సర్పంచ్ శ్రీ బి. రంగారెడ్డి నాయకత్వాన ఎదురు వచ్చి బృందం వారిని మేళతాళాలతో స్వాగతించి, తమ ఇబ్బందులను పేర్కొన్నారు. బృందంవారు, గ్రామంలో గల యువ నాయకత్వాన్ని హర్షించి, హరిజనులకు నివేశన స్థలాన్ని సమకూర్చడానికి గ్రామస్థులు సహకరించాలని రాబోవు విద్యుచ్ఛక్తిని వ్యవసాయ అవసరాలకు వినియోగించుకోవాలని కోరారు.

రాత్రి పుల్లారెడ్డిపల్లెలో జరిగిన సభలో మాట్లాడుతూ, శ్రీ డి. పాండురంగారెడ్డి రైతులు ప్రభుత్వం కలుగజేస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలన్నారు.

మరునాడు ఉదయం, బృందంవారు, గోపాపురల్లె చేరుకొనగా, కొమరోలు సర్పంచ్ ఎం. కేశవరెడ్డి స్వాగతం చెప్పారు. హరిజనవాడలో జరిగిన సభలో ప్రసంగిస్తూ, శ్రీ పి. రంగారెడ్డి, అంటరానితనం, పేదరికం తొలగితేనే తప్ప గాంధిజీ ఆశించిన రీతిగా హరిజనులకు సమాజంలో సముచితస్థానం లభించదని స్పష్టం చేశారు. సమితి అధ్యక్షులు గ్రామస్థుల నేజి అవసరమున్న కోర్కెలను ప్రస్తావించి, నిధులు అభ్యర్థించినప్పుడు ఆవిని సాధ్యం కాగలదన్నారు.

అనంతరం, బాదినేనపల్లి చేరుకొని సర్పంచ్ ఓ. రామయ్య పేర్కొనిన సమస్యలకు సమాధానంగా, శ్రీ పి. రంగారెడ్డి గొడుగుల పరిశ్రమకై వలయు పెట్టుబడిధనాన్ని సహకార బ్యాంకునుండి సమకూర్చి పెడతామన్నారు.

మూగచెర్ల చేరుకొనిన బృందం వారిని సర్పంచ్ బి. వి. సుబ్బయ్య కలుసుకొని గ్రామానవసరాలను వివరించారు. శ్రీ డి. పాండురంగారెడ్డి, పభుత్వం ఉచితంగా ఇస్తున్నారు 1000 మోయాన్ని పొంది బోర్‌వేల్లు త్రవ్వించుకొని వ్యవసాయోత్పత్తులను పెంచాలని కోరారు.

రెడ్డిచర్ల మీదుగా ప్రయాణం చేసిన బృందం, పిట్టమీదిపల్లె చేరుకొగా ప్రజలు ప్రైమరీ స్కూలు అవసరమని విపేది చుపన్నారు. శ్రీ ఎం. భాస్కరరెడ్డి త్వరలోనే పాటశాల ఆరంభిస్తామని చెప్పారు. బ్రాహ్మణపల్లెలో జరిగిన సభలో శ్రీ ఎం. భాస్కరరెడ్డి ఇంజినీర్లు అవసరమైనే చెరువు కట్ట తప్పక ఎత్తు చేయిస్తామని పక్కాగా హామీ ఇచ్చారు.

తెనాలిలో జూన్ నుంచి జీతాలు లేని అధ్యాపకులు

తెనాలి, అక్టోబరు 10: ఇక్కడికి తాలూకా హైస్కూల్ మోరిస్‌పేట బ్రాంచిలో పని చేస్తున్న సుమారు పదిహేను మంది ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి గత జూన్ నెలనుంచి జీతాలు అందలేదు.

అంతకు ముందు ప్రభుత్వంనుంచి తీసికొన్న భవన నిర్మాణ గ్రాంటుకు సరిపోయిన పద్దులను మేనేజిమెంట్ వారు ఇవ్వనందువలన ఈ పాటశాలకు టీచింగ్ గ్రాంటును విడుదల చేయలేదని తెలియవస్తోంది.

పెన్షన్ పథకం విస్తరణ ఉత్తర్వు

హైదరాబాద్, అక్టోబరు 10: పెన్షన్ లభించే పర్యవసరం కాల్పితంగా బదిలీ అయిన కాంట్రిబ్యూటర్ ప్రావిడెంట్ ఫండు నిబంధనలు వర్తించే వ్యక్తులకు 1961 సవత్సరం ఆంధ్రప్రదేశ్ పడతించిన పెన్షన్ నిబంధనలు విస్తరణకు కోరుకోవడానికి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

పెన్షన్ పథకం క్రిందకు రావాలని కోరుకోకుండా 1966 జనవరి 3 వ తేదీ 1966 జులై 3 వ తేదీల మధ్య చనిపోయినవారి భార్యలు లేదా అర్హతగల కుటుంబ సభ్యులు కుటుంబ పెన్షనును కోరుకోవచ్చు.

అంధ్ర మహిళాసభకు రు. 1 లక్ష విరాళం

ఐ. ఎల్. టి. డి. కంపెనీచే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 10 : ఆంధ్ర మహిళా సభ అధ్యక్షురాలు శ్రీమతిదుర్గా బాయ్ దేశ్‌ముఖ్‌కు ఇండియా లీఫ్ టొబాకో డెవలప్‌మెంట్ కంపెనీ జనరల్ మేనేజర్ శ్రీ మూర్తి నేడిక్కడ లక్షరూపాయలు చెక్కు అందజేశారు.

సరిగా 25 వేల రూపాయలు చొప్పున అయిదు సంవత్సరాల పాటు గ్రాంటునుకూడా తమ కంపెనీ యివ్వగలదని, శ్రీ మూర్తి చెప్పారు.

శ్రీమతి దేశ్‌ముఖ్ ఈ చెక్కునుస్వీకరిస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయం విశాలంగాఇచ్చిన స్థలంలో గాంధి భవన్ నిర్మించడానికి ఆంధ్ర మహిళా సభ ఈ మొత్తాన్ని వినియోగించ గలదని తెలిపారు. రాష్ట్రంలో బాపూభవనాలు నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షలరూపాయలుమంజూరుచేసి వున్నది. ఆంధ్ర మహిళా సభ నిర్మించే భవన్‌కు యిందులో 50 వేల రూపాయలు ప్రత్యేకించబడతాయి.

ఈ చెక్కు ప్రదాన సభకు హాజరైన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ జి. ఎ. నరసింగరావు మాట్లాడుతూ, ఆంధ్ర మహిళా సభ సాగిస్తున్న సత్ కృషిని ప్రశంసించారు.

మంత్రి శ్రీ కాకాని

హైదరాబాద్, అక్టోబరు 10 : వ్యవసాయ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం 11 వ తేదీన కారులో విజయవాడ వెడతారు. అక్కడనుంచి ఆ రాత్రికి సూర్యాపేట వెళ్లి 12 వ తేదీన దేవరకొండ, గుడిపల్లి మీదుగా నాగార్జున సాగర్ వెడతారు. 13 సాయంకాలం అక్కడనుంచి హైదరాబాద్‌కు తిరిగి వస్తారు.

మంత్రి శ్రీ వెంగళరావు

హైదరాబాద్, అక్టోబరు 10 : హోం మంత్రి శ్రీ జగలగం వెంగళరావు 14వ తేదీన కారులో దేవరకొండ తాలూకాలోని పోతిరెడ్డిపల్లె, అక్కడ జరిగే కార్యక్రమాలలో పాల్గొని రాత్రికి హైదరాబాదు చేరుకుంటారు.

మంత్రి శ్రీ యూనస్ సలీం నల్గొండజిల్లా పర్యటన

హైదరాబాదు, అక్టోబరు 10 : కేంద్ర రైల్వే శాఖలో ఉపమంత్రి శ్రీ మహమ్మద్ యూనస్ సలీం నేడిచ్చుటకి వస్తారు. ఆయన వారం రోజులు ఇక్కడ ఉండి నల్గొండ జిల్లాలో పర్యటించి 16వ తేదీన రైలులో ఇక్కడనుండి ఢిల్లీ వెడతారు.

అమెరికా నుంచి ఇద్దరు క్యూబన్ బహిష్కరణ

వాషింగ్టన్, అక్టోబరు 10: అక్కడి రాజధాని లో క్యూబా ప్రతినిధి వర్గానికి చెందిన ఇద్దరు సభ్యులను, 48 గంటలలోగా అమెరికా విడిచి వెళ్లవలసిందిగా నిన్న రాత్రి ఉత్తర్వు చేయడం జరిగింది.

ఈ దౌత్య ప్రతినిధులు ఒక మిత్రదేశపు దౌత్య కార్యాలయంలో పని చేస్తున్న ఒక స్త్రీని, సమాచారం సభలకు చేయడంకోసం తమలో చేర్చుకున్నారని, అమెరికాకు వ్యతిరేకమైన గూఢచార కార్యకలాపాలు సాగిస్తున్నారని, అమెరికన్ అధికార వర్గాలవారు చెప్పారు.

ఈ ప్రతినిధి బృందం దౌత్య నిధులకు సంబంధించిన కార్యకలాపాలు సాగిస్తున్నందున వారిని బహిష్కరించడం జరిగిందని మాత్రమే అమెరికా విదేశ వ్యవహారాల శాఖ ప్రకటించింది.

—:o:—

యుద్ధవిరమణ పట్ల అమెరికా ఆసక్తి

నవన్నా, అక్టోబర్ 10 : చిత్తశుద్ధితో తాను చేసిన శాంతి ప్రతిపాదనలను ఉత్తర వియత్నామ్ తగిన ప్రాధాన్యమిచ్చి ఉచిత రీతిని సమాధానం ఇవ్వగలదని ఆశిస్తున్నానని అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నిన్న ఇక్కడ హంటర్ విమాన స్థావరంలో పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

పారిస్‌లోని హనోయ్ ప్రతినిధివర్గం ప్రథమంగా చేసిన వ్యాఖ్యను నిక్సన్ నిరాకరించారు.

ఇండో—చైనాలో యుద్ధవిరమణ పట్ల అమెరికాలానికి తోడనుదని, ఈ అభిప్రాయాన్ని హనోయ్ కూడా త్వరలో ప్రకటించగలదని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

—:o:—

విమానాలమళింపుపై తీవ్ర ఆంక్షలు

అంతర్ పార్లమెంటరీ సంఘం విజ్ఞప్తి

హేగ్, అక్టోబర్ 10: విమానాల మళింపులకు, ప్రతిభవుల బందనాలకు నివారణగా తీవ్రమైన ఆంక్షలు విధించే విషయాన్ని పరిశీలించ వలసిందిగా వివిధ ప్రభుత్వాలను కోరుతూ అంతర్ పార్లమెంటరీ సంఘం 58వ సమావేశం నిన్న ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ తీర్మానం పై ట్యునీషియా ప్రతినిధి వర్గం మాత్రం వోటు చేయలేదు.

గగనమార్గంలో జరిగే యీ చర్యలను సహించే దేశాలలో విమానాల సంస్థలకే ఆశ్రయాలలో ఆ సంస్థల సమాచారాలు గోప్యపరచడం వంటి అంతర్జాతీయ విషయమై ఒప్పందం చేసికోవాలని కూడా తీర్మానంలో కోరారు.

సముద్ర జలాలపై రష్యా ఆధిపత్యం విస్తరణ ప్రమాదం

బ్రిటిష్ విదేశాంగ మంత్రి హెచ్చరిక

బ్లాక్‌పూల్, అక్టోబర్ 10 : సముద్రాలపై ఆధిపత్యం విస్తరించుకొనే సామర్థ్యం సోవియెట్ యూనియన్‌కు పెరుగుతున్న విషయాన్ని బ్రిటన్ దృష్టిలో పెట్టుకొని నడవ ఉన్నదని బ్రిటిష్ విదేశాంగమంత్రి సర్ అలెక్ డగ్లస్‌హోం నిన్న హెచ్చరించారు.

ఇక్కడ కన్సర్వేటివ్‌పార్టీ వార్షిక మహాసభలో విదేశీ వ్యవహారాలపై చర్చలో ఆయన ప్రసంగిస్తూ, సోవియెట్ నౌకాదళం సముద్రాలపై తన ఆధిపత్యం విస్తరిస్తున్నదన్నారు.

ఇది ఆందోళనకరమైన విషయం కాకపోయినప్పటికీ, భవిష్యత్తులో మనకు ఆమోదప్రదంకాని మూల్యాన్ని చెల్లించవలసి వస్తుందని ఆయన అన్నారు.

రష్యన్ నౌకలు ఖుర్దు నుర్యధర సముద్రంలో ఉన్నాయి. త్వరలో అవి హిందూమహాసముద్రానికి విస్తరించినా, బ్రిటిష్ శ్రేయస్సుకు ప్రధానమైన ప్రాంతాలలో కమ్యూనిస్టు నౌకాదళ కార్యకలాపాలను పట్టించుకోకుండా సహించడం మనకు క్షేమంకాదని ఆయన అన్నారు.

దక్షిణాఫ్రికాకు ఆయుధ సప్లయిని గురించిన ప్రకటన తాను పార్లమెంటులో చేయగలనని ఆయన చెప్పారు.

దక్షిణాఫ్రికాకు ఆయుధాల విక్రయంపై సభలో గందరగోళం చేలరేగింది.

విదేశీ వ్యవహారాలలో బ్రిటిష్ పలుకుబడి పునరుద్ధరించడం కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ప్రవేశపెట్టబడిన తీర్మానంపై చర్చలో దక్షిణాఫ్రికా ఆయుధాల సప్లయిని సమర్థించేవారు, వ్యతిరేకించే వక్తల ప్రసంగాల సమయంలో సభలో గందరగోళం, కేకలు చెలరేగాయి.

డగ్లస్‌హోమ్ ప్రసంగిస్తూ ఆయుధాల విక్రయానికి కనుక ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే, జాతి విచక్షణ నిధానానికి, దానికి ఎలాంటి సంబంధం ఉండదని అన్నారు. మన ప్రధాన సప్లయి మార్గాలకు ముప్పు వీర్పడకుండా చేయడానికి అలాంటి నిర్ణయం గైకొని అవసరము వీర్పడగలదన్నారు.

—:o:—

పెద ఎమ్మిగనూరులో దాడి: ఒకరి మరణం

హైదరాబాద్, అక్టోబరు 10 : కర్నూలు జిల్లా కోయిలకుంట్ల తాలూకా పెద ఎమ్మిగనూరు గ్రామంలో ప్రతి కొట్టినీ తెండిన ఏడుగురు తుపాకులు తదితర మారణాయుధాలతో దెబ్బ తీసినందున ఒకరు చనిపోయారు. నుంలోకిలకి తుపాకిగుండుగాయాలు తగిలాయి.

గ్రామ కక్షలవల్ల ఇది జరిగింది. పోలీసులు కేసు రిజిస్టరుచేసి, తర్వాలు ప్రారంభించారు.

మంత్రి శ్రీ రామచంద్రరావు కల్యాణి

హైదరాబాద్, అక్టోబరు 10: హార్టికల్చరింగ్ శాఖ మంత్రి శ్రీ రామచంద్రరావు కల్యాణి 13 వ తేదీన విజయవాడ వెడతారు. ఆ తర్వాత దగ్గరాల, తెనాలి పర్యటించి గుంటూరువెళ్లి, 15 వ తేదీకి హైదరాబాదు వస్తారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం

కౌంటర్ ఆఫీస్ : దిల్‌కుష్, హైదరాబాద్ - 4.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్‌లోని మూడు అగ్రికల్చరల్ జోన్లలో, విద్యార్థులు, అధ్యాపకుల పరిశోధనకు వీలుగా భూమిని, తిరుపతి ఆన్ కాంపస్ కళాశాలలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు ప్రవేశపెట్టడము ద్వారా పరిశోధనలో మరింత అభివృద్ధిని సాధించే అవ్యయితో యిదివరకే తెలుపబడిన పట్టణాలలో—బాపట్ల (ప్లాంట్ పాథాలజీలో బాపట్లయందును, పార్టికల్చర్ తిరుపతియందును పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు ప్రారంభించబడినవి.

విశ్వవిద్యాలయము సంపూర్ణాభివృద్ధికి మరియు, కొన్ని ప్రాంతములలో స్పెషలైజేషన్‌ను దృష్టిలో ఉంచుకుని, ఎం. ఎస్సి. (అగ్రికల్చర్)లో మరిరెండు పట్టణాలందు పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు—ఎంటోమాలజి మరియు అగ్రికల్చరల్ కెమిస్ట్రీలను బాపట్లలోనూ, అగ్రోనమి, ప్లాంట్ పాథాలజిలను తిరుపతిలో మరియు తిరుపతి పట్టణపై ఉన్న కళాశాలలో అనిమల్ సైన్సెస్‌లోనూ 1970 డిసెంబర్‌కి పిలైతే అలాగానే ఏర్పాటు చేయుటకు నిర్ణయము గైకొనబడినది. అవసరమైన సిబ్బంది నియామకమునకు, అవసరమైన సౌకర్యముల ఏర్పాటుకు, ప్రాధాన్యత క్రమంలో పలిన చర్యలు గైకొనబడుచున్నవి.

పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల వికేంద్రీకరణ వలన ఆయా ప్రాంత

దక్షిణ మధ్య రైల్వే

12—70 నుండి 30—11—72 తేది వరకు గల కాలములో అవకాశాల్లో విశాఖపట్నం టౌన్ రైల్వేస్టేషన్ వద్ద సైకిల్‌స్టాండు కాంట్రాక్టులకు మంజూరుకు వెళ్లిన ఫారములలో (ఇతరులకు మార్చరాదు) సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. సైకిల్ స్టాండులను డివిజనల్ ఇంజినీరు/III· ఎస్.సి. రైల్వే, విజయవాడవారి అమోదమునకు లోబడి రైల్వే సెక్షనేషన్ ప్రకారము, కంట్రాక్టర్ల స్వంతఖర్చులపై నిర్మించవలెను.

టెండరు ఫారములను రు. 2—00 (రెండు రూపాయలు మాత్రము) స్వయంగా కేషు కౌంటర్లు ద్వారా మాత్రమే చెల్లించి, దరకాస్తుమీద సూచరింటెండెంట్ (కమర్షియల్ బ్రాంచి), ద. మ. రైల్వే, విజయవాడ వారి కార్యాలయములో పొందవచ్చును.

1. టెండరు ఫారముల అరికేయుటకుఅఖరుతేది.. 26—10—70 మ. 3 గం.
2. ధరావరు డబ్బు రు. 25—00 లను డివిజనల్ సేమ్యూన్, ద. మ. రైల్వే, విజయవాడ వారికి చెల్లించుటకు ఆఖరు తేది.... 28—10—70 మ. 3 గం.
3. టెండర్లు స్వీకరించుటకు ఆఖరు తేది.... 31—10—70 మ. 12 గం.
4. టెండర్లు తెరువబడు తేది, సమయము.... 31—10—70 మ. 3 గం.

విజయవాడ, 7—10—70. } డివిజనల్ సూపరింటెండెంట్, విజయవాడ.

వైద్యరీత్యా నిరూపితమైన

స్పిల్స్



ప్రత్యేకమైన డి యాంటి సెప్టిక్సులో దగ్గు, గొంతు నొప్పులను అతిత్వరగా నివారిస్తుంది



ఎనిమిదవ

అఖిల భారత బేసిక్ లిటరేచర్ పోటీ

భారత ప్రభుత్వము నిర్వహించే అష్టమ అఖిలభారత ప్రథమిక సాహిత్యపోటీలో పాల్గొనేందుకు ఎంట్రీలు (వాత్రప్రతులు/పుస్తకములు(నాటకములతోసహా) రూపములో ఈ క్రింది నియమాలకు వంబంధించి కోరబడుచున్నవి.

నియమాలు:—(1) గ్రామీణ నాయకత్వము మరియు పంచాయితీరాజ్యం (గ్రామీణ నాయకత్వంను గురించిన నిబద్ధమైన ఉపమానముల వాగ్రహముతో) (2) పంచాయితీ రాజ్యము యొక్క పరిపూర్ణ వ్యక్తిత్వము మరియు సహకార సంస్థలు (3) పంచాయితీ రాజ్య సంస్థల పనులు, అధికారముల మార్పిడి (4) గ్రామీణ పునర్నిర్మాణములో — యువజనులపాత్ర—కార్యక్రమం నిర్వహణా పద్ధతులు (5) పంచాయితీరాజ్యమరియు సహకార సంస్థలను గ్రామీణ నిరుద్యోగ సమస్య, వైజ్ఞానిక నిరుద్యోగ సమస్యలను తొలగించే విషయంలో మలచుకొనే పద్ధతి (6) గ్రామీణ ప్రాంతములో మంచినీటి సరఫరా (7) భారత గ్రామీణ జీవనము వెనుకబడిన వర్గముల అభివృద్ధిలో దాని ప్రభావము (8) గ్రామీణ అభివృద్ధి కార్యక్రమములో స్త్రీపాత్ర (9) గ్రామీణ సహకార రుణాలలో క్రొత్త పోకడలు (10) మార్కెటింగ్ కో ఆపరేటివులను ఏ విధంగా అభివృద్ధిపర్చాలి? (11) అప్పుబజార్—ప్రజల సేవలో (12) సహకార జీవనమును ప్రతిబింబించే ఒక నాటకము (13) గ్రామీణ ప్రాంతములోని వ్యవసాయ పారిశ్రామిక రంగములకు విద్యుచ్ఛక్తి పనరులను పంచాయితీరాజ, సహకార సంస్థల ద్వారా ఏ విధంగా ఉపయోగించు కొనవలెను (14) గ్రామీణ ప్రాంతములోని పొదుపును సహకార సంస్థలు, పంచాయితీ రాజ ద్వారా ఉపయోగించుట (15) కో ఆపరేటివ్ ఫార్మింగ్ (16) సహకార పాల సరఫరా, పాడి ఉత్పత్తుల నిర్వహణ (17) సహకార రంగములో కోళ్ల ఫారము.

బహుమతులు:— బహుమతులు గెలిచినవారు ఒక్కొక్కరికి రు. 1000 వంతున యివ్వబడును.

భాషలు:— ఎంట్రీలను యీ క్రింది భాషలలో పంపవచ్చును.

అస్సామీస్, బెంగాలి, గుజరాతీ, హిందీ, కన్నడం, కాశ్మీరీ, మళయాళం, మరాఠీ, ఒరియ్యా, పంజాబి, సింధి, తమిళము, తెలుగు, ఉర్దూ.

రచనాపద్ధతి:—ప్రతి ఎంట్రీకూడ సరళమైన, వ్యవస్థమైనరీతిలో, సమాజాభివృద్ధికి సంబంధించిన పంచాయితీరాజ, సహకార రంగం కార్యక్రమాలకు సంబంధించిన వ్యక్తులకు సులభ గ్రాహ్యంగా ఉండవలెను.

పరిమితి:— వ్రాత ప్రతులు సుమారు 10000 పదములతోనూ, అచ్చు పుస్తకములయితే సుమారు 40 పుటలు—డెమ్మి—ఆక్టావో సైజులోను 16 పాయింటు కైపుకు తక్కువకాకుండా ఉండవలెను. పుస్తకములయినట్లయితే విరివిగా చిత్రములు ఉండవలెను.

కాపీ రైటు:— బహుమతి పొందిన ఎంట్రీల కాపీరైటు హక్కులు భారత ప్రభుత్వమునకు ఎట్టి అవరోధములు లేకుండా బదలాయించబడును. ఇరువురికి అంగీకారమైన మొత్తమును కాపీరైటుకు రయితుకుచెల్లించబడును

ఎంట్రీఫీజు:— రచయిత పంపేటట్లయితే ప్రతి ఎంట్రీకి రు. 3—00.

చివరి తేది:—ఎంట్రీలు స్వీకరించుటకు ఆఖరు తేది 2 ది సెంబరు 1970.

పోటీ గురించిన పూర్తి వివరములను, ఇతర సూచనలను దరకాస్తు పొందవచ్చును.

ది డైరెక్టర్ (బేసిక్ లిటరేచర్),
ఆహార వ్యవసాయ, సమాజ వికాస, సహకార
మంత్రిత్వ శాఖ,
(సమాజ వికాసము, సహకార శాఖలు)
భారత ప్రభుత్వము,
కృషి భవన్, న్యూ ఢిల్లీ.

davp 70/2

పాడి పరిశ్రమ అభివృద్ధికి బీదల సహకార సంఘాలు

రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకం: మొవ్వ సభలో మంత్రి శ్రీ కాకాని వివరణ

మొవ్వ, అక్టోబరు 10: గ్రామాలలో పేదలు, రెండెకరాలలోపు రైతులు సహకార సంఘాలుగా ఏర్పడి, బ్యాంకుల ద్వారా రుణాలు పొంది పాడి పరిశ్రమను పెంపొందించే పథకాలు రూపొందుతున్నట్లు వ్యవసాయ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం ఇక్కడ వెల్లడించారు.

కృష్ణాజిల్లా మొవ్వ గ్రామస్థులు, పరిసర గ్రామములైన గూడూపాడు, పరసంపాలెం, కొండపరం, మూలపాలెం వగైరా గ్రామస్థుల వీరాలాల మొత్తం 60 వేల రూపాయల వ్యయంతో రెండెకరాల స్థలంలో నిర్మింపబడిన ప్రాంతీయ పశుగణాభివృద్ధి కేంద్రం నూతన భవనానికి మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నంగారు ప్రారంభోత్సవం చేశారు.

ఉదయాన పార్లమెంటుసభ్యులు శ్రీ యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ జాతీయపతాకావిష్కరణ కావించారు. తదుపరి సరసన్నపాలెములో మొవ్వ పంచాయితీ సమితి ప్రాంతములోని సర్పంచ్ - కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం శ్రీ కాకాని వెంకటరత్నంగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ కొల్లి కోటేశ్వరరావుగారు వీరందరికీ విందుచేశారు. మధ్యాహ్నం మొవ్వలో యంగ్‌మెన్స్ కల్చరల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యమున నిర్వహింపబడుతున్న సహకార పాలశీకరణ కేంద్ర భవనానికి విజయవాడ పాంద్ర పశుగణాభివృద్ధి పథకం డిప్యూటీ డైరెక్టరు డా. కె. వి. సత్యనారాయణగారు శంకుస్థాపన చేశారు. సభకు మొవ్వ పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ పరుచూరి శ్రీ రామమోహనరావు అధ్యక్షత వహించారు. మొవ్వ యూత్ లీగ్‌వారు అల్పాహార విందు చేశారు.

సాయంత్రం మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం ప్రాంతీయ పశుగణాభివృద్ధి కేంద్ర నూతన భవనానికి, కృష్ణా జిల్లా కలెక్టరు శ్రీ పి. శ్రీనివాసశాస్త్రి లేబరేటరీకి ప్రారంభోత్సవం చేశారు. సర్వశ్రీ గొట్టిపాటి వీరరాఘవేంద్రరావు చుమువోలు వెంకటరావు, రేపాల ఋచ్చిరామకృష్ణయ్య శ్రేష్ఠి భవన నిర్మాణ దాతలు, స్థల ప్రదాతల చిత్రపటాలను ఆవిష్కరించారు. తరువాత భవన నిర్మాణ కమిటీ వారు అల్పాహార విందు కావించారు. ఉత్సవానికి ఏర్పాట్లన్నీ మొవ్వ గ్రామ సర్పంచ్ శ్రీ మండలి వెంకట బసవ కుటుంబరావు, పశువుల డాక్టరు శ్రీ యలమంచి శంకరరావు గార్ల ఆధ్వర్యాన జరిగాయి.

పాలుంత్రం స్థానిక పరిషత్ హైస్కూలు ఆవరణలో జరిగిన బహిరంగ సభకు కృష్ణా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, శాసన సభ్యులు శ్రీ రేపాల ఋచ్చి రామకృష్ణయ్య శ్రేష్ఠిగారు అధ్యక్షత వహించారు. శ్రీ మర్రిదల వెంకట బసవకుటుంబరావు అతిథులకు స్వాగత వచన ములు పలికిరి. అమాత్యవర్యులు గ్రామంచేరుతుండగా తరువాత భవన నిర్మాణ కమిటీ తరపున స్వాగత వచనములు— కలెక్టరుగారికి వినతి పత్రములు సమర్పింపబడింది. భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు శ్రీ వీరమాలను వెంకట గంగాధరరావు వేదిక సమక్షించారు.

మంత్రి శ్రీ వెంకట రత్నంగారు మాట్లాడుతూ, రైతులు కేవలం వ్యవసాయం మీదనే ఆధారపడి ఉండుట కష్టమని అందునే పాడి పరిశ్రమ వంటి ఉప వృత్తులు అవలంభించ వలసిన అవసరత ఎంతైనా కలదన్నారు. గ్రామాలలో 33 బీదవారు, 17 మంది రెండెకరాలలోపు రైతులలో సహకార సంఘములు ఏర్పాటు చేయించి గేదెలను భరీదు చెసుకొనుటకు బ్యాంకుల ద్వారా ఋణములు మంజూరు చేయించి పాల ఉత్పత్తి పథకము చేయుటకు పథకములు తయారు చేయుచున్నామని వివరించారు. పార్లమెంటు సభ్యులు శ్రీ యార్లగడ్డ అంకినీడుప్రసాదు, శాసన సభ్యులు శ్రీ కనుమూరి సోమేశ్వరరావు, శ్రీ చుమువోలు వెంకటరావు, శాసన మండలి సభ్యులు శ్రీ కలపాల సూర్యప్రకాశరావు, కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ సి. శ్రీనివాసశాస్త్రి, సర్వశ్రీ గొట్టిపాటి వీరరాఘవేంద్రరావు, కొల్లి కోటేశ్వరరావుగారలు ప్రసంగించారు.

ఉదయం జరిగిన పాల పోటీల విజేతలకు విజయవాడ పాంద్ర పశుగణాభివృద్ధి పథకం డిప్యూటీ డైరెక్టరు డా. కె. వి. సత్యనారాయణగారు. బహుమతి ప్రధానము గావించారు.

సభాధ్యక్షులు తమ వక్తవ్యములో పాడి పంటలే గ్రామీణ ఆర్థిక పరిపుష్టికి మూలమని, రైతులు సహకార సంఘములలో తమ శ్రేయస్సు మరియు సమగ్రాభివృద్ధి కొరకు సహకరించవలసిన బాధ్యతగలవారని, మొవ్వ కేంద్రయ్య సంగీత సాహిత్య కళాశాల విద్యార్థినులు వ్యక్త ప్రదర్శనమును గావించారు. శ్రీ రెండుపల్లి పాంచాలయ్య కళాశాలకు ప్రభుత్వం సహాయము చేయవలసిన అవసరతను వివరించారు. మంత్రిగారు విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. తదుపరి శ్రీ పి. కొటేశ్వరరావు, డా. ఆర్. నాగరాజన్ వందన సమర్పణ గావించారు. జాతీయ గీత గానముతో సభ ముగిసింది.

నోబెల్ సాహిత్య బహుమతి

సోవియట్ నవలాకారునికి లభ్యం

స్టాక్‌హోం, అక్టోబరు 8: 1970 నోబెల్ సాహిత్య బహుమతి సోవియట్ నవలా కారుడు అలెగ్జాండర్ సోల్జెనిట్సిన్‌కు బహూకరించినట్లు నేడు ప్రకటన జరిగింది.

రష్యన్ సాహిత్యంలో అనన్యంగా వున్న సాంప్రదాయాలను అయన పాటిస్తూ నైతిక శక్తి కోసం కొనసాగించిన కృషికిగాను ఆ బహూకరణ జరుగుతున్నట్లు స్వీడిష్ అకాడమీ వారు మొన్న ప్రకటించారు.

ఈ బహుమతిగా రు. 5.76 లక్షలు ఇస్తారు.

—:o:—

వనస్పతి ధర తగ్గుదల

న్యూఢిల్లీ, అక్టోబరు 10: దక్షిణ మండలంలో మొట్టమొదటి నుంచి వనస్పతి ధర కిలోకు పది పైసలు తగ్గించారు.

పాకిస్తాన్‌కు ఆయుధాలవిక్రయం

నిక్సన్‌చే స్వయంగానిర్ణయం

వాషింగ్టన్, అక్టోబరు 10: పాకిస్తాన్‌కు ఆయుధాల విక్రయాన్ని పునరుద్ధరించాలన్న అమెరికాసర్వయూనిటీ అధ్యక్షుడు నిక్సన్ స్వయంగా ఆమోదించారని ఇక్కడ తెలిసింది.

పాకిస్తాన్‌కు 6—57 బాంబర్ విమానాలు ఎఫ్—104 యుద్ధ విమానాలు సాయుధ శకటాలు సప్లయి చేయడానికి అమెరికా నిర్ణయం ఉద్దేశించబడినదని కూడా తెలిసింది.

బాంబర్లను విక్రయించాలన్న నిర్ణయాన్ని కూడా శ్రీ నిక్సన్ స్వయంగా తీసుకొన్నారట. పాకిస్తాన్‌కు మొత్తం 150 లక్షల డాలర్ల మేరకు ఆయుధాల సరఫరా చేస్తారు.

అమెరికా ప్రకటన

వాషింగ్టన్,అక్టోబరు 10: పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాపై విధించబడిన ఆంక్షలను కొంచెం మినహాయించి, ఆ దేశానికి ఏవో కొన్ని సున్నితం కాని ఆయుధాలను చెడిపోయిన వాటికి బదులుగా కొన్ని ఆయుధాలను అమెరికా సరఫరా చేయబోతున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ మొన్న ప్రకటించింది.

1 కోటి 50 లక్షల డాలర్ల విలువ గల ఆయుధాలను అమెరికా పాకిస్తాన్‌కు సరఫరా చేస్తుందనీ, వీటిలో బి—57 రకం కాన్బెర్రా బాంబర్లు ఎడింటినీ, ఎఫ్—104 ఫైటింగ్ మాచర్ పానిక్ విమానాలు మొదలైన వాటిని అమెరికా సరఫరా చేస్తుంది.

అయితే అమెరికా సరఫరా చేసే ఆయుధాలలో టాంకులు ఉండబోవని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

—:o:—

శ్రీ బి. సుబ్బారావు కాలధర్మం

హైదరాబాదు, అక్టోబరు 10: ప్రకృతి వైద్య ప్రియులు, ప్రముఖ జాతీయ వాది శ్రీ బి. సుబ్బారావుగారు ఈ నెల 5 న భీమవరం (వీరవాసరం)లో కాలధర్మం చెందారు. వీరికి భార్య, అయిదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు. కుమారులలో ఒకరు డాక్టరు బి. వెంకటరావు. హైదరాబాద్‌లో ప్రకృతి చికిత్సా కేంద్రం నెలకొల్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వైద్య సంఘంవారు మున్న ఈ ఆసమర్థిలో సమావేశాలు శ్రీ సుబ్బారావుగారి మరణానికి సంతాపం తెలియజేస్తూ తీర్మానించారు.

రేటు పెంపుదలను ప్రభుత్వాన్ని కోరుటపాలు చేయవద్దు

అధికసున్నల విధింపుపై ముఖ్యమంత్రికి డా॥ టి. వి. ఎస్. చలపతిరావు విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 10: సెప్టెంబరు 30వ తేది విజయవాడ పురపాలక సంఘం వారు వాల్యుయేషన్ అధికారులకు యింటి పన్నుల పోటీసులు జారీ చేయకుండా నిలువుదల చేయవలసిందిగా ఆదేశిస్తూ చేసిన తీర్మానం ఫలితంగా అధికపన్నుల విధింపు ప్రస్తావనికి అవకాశం లేనిస్థితిలో ఒక స్వేచ్ఛత ఏర్పడిందనీ అక్టోబరు 4వ తేదీన జరిగిన రేటుపేయర్ల మహాసభ తీర్మానం ప్రకారం రేటుపేయర్ల ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలుసుకొని పరిస్థితులు వివరించారు కాబట్టి ప్రభుత్వానికి, రేటు పేయర్లకు అనవసరపు కోర్టుఖర్చులు లేకుండా యీ సమస్యను ముఖ్యమంత్రి సంతృప్తికరంగా పరిష్కరించాలని కోరుతూ శాసన సభ్యులు డా. టి. వి. ఎస్. చలపతిరావు ముఖ్యమంత్రికి ఒక లేఖ వ్రాశారు.

పాయింటు సెలెక్టు కమిటీ సమావేశాలలోనూ, శాసన సభలోనూ ప్రతిపక్షాలు కొందరు అధికారపక్ష సభ్యులుకూడా యీ ఆస్తిపన్నుపై యింటిపన్ను విధింపు విధానాన్ని వ్యతిరేకించారని, మున్సిపల్ చేర్మన్లు చేంబరు అనేక పురపాలక సంఘాలుకూడా వ్యతిరేకించాయని డా: టి. వి. ఎస్. చలపతిరావు తమ లేఖలో గుర్తుకు తెచ్చారు.

వ్యక్తులు, కంపెనీయొక్కమూలధనంపై పన్ను విధించే అధికారం పూర్తిగా పార్లమెంటుదని అందువల్ల మున్సిపల్ చట్టంలోని నిబంధన రాజ్యాంగ చట్టానికి విరుద్ధమని ఆయన వివరం చేశారు.

యజమాని ఆక్రమణలోవున్న ఇంటికి ఆస్తిపన్నుమీద, అద్దెకు యిచ్చిన యింటికి అద్దె మీద పన్ను విధించే నిబంధనలున్నాయని, ఒకే ఇంటిలో కొంతభాగం యజమాని ఆదీనంలోను మిగతాభాగం అద్దెకు యిచ్చినట్లయితే ఆ ఇంటికిరెండువిధాలుగా పన్ను విధించబడుతుందని,అందువల్ల ఒకవ్యక్తికి మరొవ్యక్తికి విచక్షణ చూపటమేకాక. ఒకే వ్యక్తిలో కూడా వివక్షత పాటింపబడుతోందని, యిది రాజ్యాంగానికి విరుద్ధమని డా: టి. వి. ఎస్. పేర్కొన్నారు.

ఈ విషయాన్ని అటుంచినా విజయవాడ పట్టణం విషయంలో ప్రభుత్వం, పురపాలక సంఘం, వాల్యుయేషన్ అధికారులు వారి వారి అధికారాలను సక్రమంగా వినియోగించలేదని ఆయన స్పష్టం చేశారు.

జూన్‌నెల దాకా కవున్సిలు సక్రమంగానే వ్యవహరించిందని, కాని ప్రభుత్వం ఆగస్టు 9వ, 20వ వేరే రేట్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గజెట్‌లో ప్రకటించినప్పుడు చైర్మన్ ల విషయాన్ని కౌన్సిలు ముందుకు తీసుకు రాలేదన్నారు. దాన్ని రద్దు చేసి ప్రభుత్వం మళ్ళీ యింకా ఎక్కువ రేట్లను ఆగస్టు 31వ తేదీన ప్రకటించినప్పుడు చైర్మన్ సెప్టెంబరు 30వ తేదీదాకా యీ విషయాన్ని కౌన్సిలు ముందుకు తేలేదన్నారు. అప్పటికే పన్నులను పెంచుతూ వాల్యుయేషన్‌అధికారులనోటీసులు జారీ చేశారని డా: టి. వి. ఎస్. వివరించారు.

10 రోజులలోపుగానే ప్రభుత్వం రెండు పర్యాయాలు తన అధికారాలను వినియోగించ వచ్చునా అనేది ఒక ప్రశ్నయని, సెప్టెంబరు 30దాకా చైర్మన్ కౌన్సిలుముందు పెట్టక పోవటం సమంజసమా అనేది రెండవప్రశ్నగా ఆలోచించాల్సివుందన్నారు. ఈ రెంటినీ అటుంచినా మున్సిపల్ కార్యదర్శి వెంటనే ప్రభుత్వ రేట్లను ప్రకటించి వుండవలసింది, ప్రకటించ లేదన్నారు.

రేటుపేయర్లకు తమ భవన నిర్మాణ ఖర్చులు వివరించటానికి అవకాశం యివ్వ లేదన్నారు.

గాంధేయ మార్గంలో నిరంకుశ విధానాల ప్రతిఘటనకు ఉద్యమం

సంస్థా కాంగ్రెస్ కార్యవర్గం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 10: ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రపతి పరిపాలన విధింపు చర్యను నియంత్రణచర్యఅనిత్యచర్యఅనిపేర్కొంటూ దీనిని తొలగించటానికి గాందేయ పద్ధతులలో ఉద్యమం నడుపాలని సంస్థా కాంగ్రెసు కార్యవర్గం మొన్న విజ్ఞప్తి చేసింది.

అయితే కేంద్రం చర్యకు విరుద్ధంగా దేశవ్యాప్తంగా ఆందోళన జరపాలని జనసంఘ్, స్వతంత్ర, బి. కె. డి. నాయకులతో కలసి యీ పార్టీ ప్రతినిధులు యిటీవల చేసిన నిర్ణయంగురించి కార్యవర్గం తన తీర్మానంలో ప్రస్తావించలేదు.

అక్టోబరు 15న జరుగనున్న రాజ్యాంగ రక్షణ దినం ఆందోళనలో తమ పార్టీ కార్యకర్తలు పాల్గొనే విషయంలో కూడా వారికి కార్యవర్గం ఎటువంటి ఆదేశాలు యివ్వలేదు.

సంస్థా కాంగ్రెసు కార్యవర్గం చేసిన సూచనల తీర్మానంలో ఉత్తరప్రదేశ్‌లో విధాయకదల్ నాయకత్వ సమస్యను కూడా ప్రస్తావించలేదు.

సంస్థాకాంగ్రెసు కార్యవర్గం తిరిగి సమావేశం అవుతున్నది. ఈ సారి శ్రీ చరణ్‌సింగ్ భావాలు వెల్లడి కాగలవని అనుకుంటున్నారు.

మొన్న జరిగిన కార్యవర్గ సమావేశంలో యు. పి. సంస్థా కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ బనార్సీదాస్, శ్రీ సి. బి. గుప్త కూడ పాల్గొన్నారు.

సంయుక్త విధాయక్‌దల్ నాయకుడుగా ఎవరు వుండగలరో సూచించటానికి కార్యవర్గ సభ్యులు ఎవరూ యిష్టపడలేదు. అయితే పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ మాత్రం ప్రసంగిస్తూ నిన్నటి యు. పి. సంయుక్త విధాయక్‌దల్ ఒక నాయకుడిని యివ్వగలదని అన్నారు.

రాష్ట్రగవర్నర్, రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వాలను సంస్థా కాంగ్రెసు తన తీర్మానంలో గట్టిగా విమర్శించింది. ప్రజాస్వామ్యానికి ఏర్పడిన ముప్పును గురించి ప్రజలు అప్రమత్తతతో వుండాలని తీర్మానంలో కోరారు.

చరణ్ సింగ్ ప్రకటన

లక్నో, అక్టోబరు10:భారతీయక్రాంతిదళ్ నాయకుడు శ్రీ చరణ్‌సింగ్ మొన్న యిచ్చిన ఒక ప్రకటన చేస్తూ ప్రస్తుత సంయుక్త విధాయక్‌దల్‌కు తాము నాయకత్వం వహించనవసరం లేదని వునరుద్ఘాటించారు.

విధాయక్‌దల్‌లోని యితర పార్టీలైన సంస్థాకాంగ్రెసు, జనసంఘ్, ఎస్. ఎస్.పి. స్వతంత్రపార్టీల నాయకులతో చర్చలు జరుపుటానికి ఢిల్లీవెడుతూ విలేఖరులతో ప్రసంగించారు. తాము ప్రభుత్వంలో వున్నప్పటికీ లేకపోయినప్పటికీ దల్‌తో సహకరించగలమని ఆయన స్పష్టం చేశారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ. 7.00 మ.1.50,సా.7.00అంగ్లంలో వార్తలు: ఉ. 7.40. 8.15 మ. 1.30. సా. 6.00 రా. 9.00, 10.30.

సోమవారం, అక్టోబరు 12

హైదరాబాద్ —ఎ

(405.4 మీటర్లు)

ఉ:—6.25 వందేమాతరం 6.30 భక్తి రంజని 7.15 భక్తిగీతాలు 7.30 సంస్కృత పాఠం 7.45 సంకీర్తనం 7.55 సూక్తి ముక్తావళి 8.30 నాదస్వరం.

మ:—11.45పాఠశాలలకు 12.05 చిత్రసీమ 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 పి. సావిత్రి దేవి 1.40 చిత్రసీమ 2.00 లలిత సంగీతం.

సా:—5.55 ప్రసార విశేషాలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామసీమలు 7.15 వెలుగుబాట 7.30 చిత్రసీమ 7.30 నాదస్వరం 8.00 చిత్రసీమ 8.20 లలితసంగీతం 8.45 కర్ణాటక సంగీతం9.15విశేష తరంగిణి 9.30 జానపద గేయాలు 9.45 రసమయి 10.00 పి. సావిత్రి దేవి 10.35 జనగణమన.

హైదరాబాద్ -బి

కడప (333.3 మీటర్లు)
విశాఖపట్నం (322.6 మీటర్లు)
సా:—5.55 నుండి రా: 10.35 వరకు

(217.4 మీ)

ఉ:—6.30 వందేమాతరం 6.45 భక్తి సంగీత 7.00 వి. ఆర్. అల్వాలే.

మ:—2.00 హిందూస్తానీ సంగీతం2.20 విలయు విద్యార్థులకు.

సా:—7.00 —యువ భారతి 8.00 వి. ఆర్. అల్వాలే 8.25 ప్రాదేశిక సంగీత 9.00 చిత్రపటాలు 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాంచజన్యం 7.15 ప్రాంతీయ సంగీతం 7.30 సంస్కృత పాఠం 7.45 సంగీత శిక్షణ 8.30 హైదరాబాద్ ఎ వలె.

మ:—11.45 ఉన్నతపాఠశాలలకు 12.00 వాద్యబృందము 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 చిత్రతరంగిణి 1.40 కవితా పంటలు

సా:—5.30 వీణ 6.05 ప్రాంతీయవార్తలు 6.15 అధ్యాత్మరామాయణ కీర్తనలు 6.25 వ్యవసాయదారులకు 6.30 చిత్రతరంగిణి 7.15 పంటసీమలు 7.45 యువభారతి 9.15 ఉభయకుశలోపరి 9.30 జానపద గేయాలు 9.45 రసమయి 10.00 వీణ 10.35 జనగణమన.

విశాఖపట్నం

(416.7 మీటర్లు)

ఉ:—6.00వందేమాతరం 6.45 నాదస్వరం 7.30 వేణువు 8.45 చిత్రగానం9.15 సంగీతమంజరి 9.30 రెండు నాటికలు10.00 నాదస్వరం 10.30 మధురగీతం.

మ:—12.00 చిత్రగానం 12.30 ఆర్. భారతి 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి

సా:—5.30 కార్మికులకార్యక్రమము6.30 వాద్యగోష్ఠి 6.45చిత్రగానం8.15ఆర్.భారతి 9.45 రాగం, తానం, పల్లవి 10.30 ఆర్. రాజగోపాల్ 11.00 జనగణమన.

—:o:—

బందరు మార్కెట్ యార్డ్

మంత్రులచే స్థలాల పరిశీలన

బందరు, అక్టోబరు 10: ఆహారశాఖమంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం, మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ రామచంద్రరావు కల్యాణిలు ఇక్కడకు వచ్చారు. మార్కెటింగ్ యార్డ్ నిర్మాణం కోసం మాచవరం జిల్లా కోర్టు ఎక్కన చిలకలపూడి, రాజుపేటలలో గల స్థలాలను చూశారు.

పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ ఎన్. వి. గోపాలరావు, బందరు సమితి అధ్యక్షులు శ్రీ వాయునందనరావు, బియ్యం మిల్లులవారి సంఘం అధ్యక్షులు శ్రీ మేమూరి వెంకటరత్నం, శ్రీ జి. వి. గున్నయ్యచెట్టి ప్రభృతులు వినతిపత్రాలు సమర్పించారు.

బందరు పురపాలక సంఘం వాటర్‌వర్క్సును ఆనుకువున్న బాలు వి. కె. రాయ్ స్థలాన్ని అద్దెకు తీసుకుని వేరువులు నిర్మించడం కోసం పురపాలక సంఘం తీసుకోవాలని యోచిస్తున్నదని పురపాలక సంఘ అధ్యక్షులు పేర్కొన్నారు. ప్రభుత్వంవారి ఖాళీ స్థలాన్ని ఎన్నిక చేయవలసిందిగా శ్రీ వాయునందనరావు సూచించారు.

వరిశుద్ధ అధ్యక్షులు శ్రీ పి. కోటేశ్వరరావు, ఎం. ఎల్. సి. శ్రీ కె. లక్ష్మణరావు, ఎం. ఎల్. సి. శ్రీ కె. కోటేశ్వరరావు, ఎం. ఎల్. సి. బి. జానయ్యలు కూడా పాల్గొనారు.

స్థలాల యజమానులను తాము సరఫరా యివ్వదలచుకున్నదీ ప్రభుత్వానికి తెలియజేయవలసిందిగా మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం కోరారు. వాటిని నిర్ణయం కోసం కలెక్టరుకు పంపుతారు.

రాపిడ్ టికెట్లు

దీపావళి గొప్ప బహుమతులు పారియావా 4 సిరీస్‌లకు రు. 9—25, మైసూరు 15 సిరీస్‌లకు రు.16—50,యు.పి. 4 సిరీస్‌లకు 5—25 మహారాష్ట్ర 5 సిరీస్‌లకు రు. 6—25, కేరళ 5 సిరీస్‌లకు రు.6—50 తమిళనాడు 4 సిరీస్‌లకు రు. 5—25, పైన రాష్ట్రములు 37టిక్కెట్లు రు. 40/- (పోస్టేజి ఉచితం) మరియు 16 రాష్ట్రములలో 16 టిక్కెట్లు రు. 17—50. M.O.చేయువారికిరిజిస్టరుద్వారా పంపబడును. ఒక టిక్కెట్టు రు. 1—30 పారియావా మాత్రము రు. 2—30 (C.O.P. ద్వారా. R. Lakshmi Duddapah (A. P.



పసిబిడ్డల నుండి పెద్దల్లోగాని

కడుపుమాడ్చక

సరియగు, బలవర్ధకమైన ఆహారము

వన్ను పల్లపునుండు ఆరోగ్యవంతగాను, ఉల్లాసంగాను ఊపుతుంది

కోకో మాల్టిన్ లేబొరేటరీస్
ప్రొప్రైటర్స్ పెదరింక్ ప్రైవేట్ లిమిటెడ్.
16, పూసారోడ్, న్యూ ఢిల్లీ-5.

సరస్విని
టోన్
అందమైన రంగులు,
సరికొత్త డిజైన్లు.
అధునాతన ఫ్యాషన్
ప్రకారం వుంటుంది.
• వాడ్రిన్ ('పెరిన్'/కాటన్)- ఇస్త్రి అక్కర్లేదు.
• స్విస్ వాయిల్-మడతలను నిరోధించేది
• తేలికైన సూపర్‌ఫైన్ వాయిల్-కంటికి విందు అయిన రంగులు
• పోలియెస్టర్/కాటన్-ఎంతో మృదువైనది
• పోలియెస్టర్/వాయిల్-ఎంతో నాజూకైనది
• పరియా-అతి మనోహరమైనది
చోలీకై 60 థాయంలో పర

గంటల పంచాంగం

శ్రీ సాధారణనామ సం. ఆశ్వయుజ శు. ఏకదశి 1970 సం. అక్టోబరు 11 ఆదివారం ఆది: ఏకాదశి : వ. 2.23, ధనిష్ట : వ. 3.11, వర్జ్యం : రా. 9.42 మొదలు 11.09 వరకు.

1970 సం. అక్టోబరు 12 సోమవారం సోమ : ద్వాదశి: వ. 11.23, శతభిషం : వ. 12.56, వర్జ్యం: సా. 6.41 మొదలు 8.07 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర యప్రియము తన మనంబునకును దా
నొరులకు నవి సేయకువికి
పరాయణము పరమ ధర్మ పథములు కేశవీయ
(మహాభారతము)

శ్రీ సాధారణనామ సం. ఆశ్వయుజ శు. ఏకాదశి
ఆదివారం

నిక్సన్ ప్రతిపాదనలు

—:o:—

ఇండో—చైనాలో శాంతి సాధనకు అమెరికా అధ్యక్షుడు శ్రీ నిక్సన్ ఐదు అంశాలతో కూడిన ప్రతిపాదనలు చేశారు. కి వెంటనే పానిని ఇటు రష్యా, ఇటు వియత్ కాంగ్, ఉత్తర వియత్నాంలు ఖండించి వేశాయి. ఇప్పుడు ఈ ఖండనకు తమ ఉపపత్తులను ప్రయోగించి సమర్థించాలన్నది విషయం కాదు. ఖండించడంలో ఎంతవరకు సాంకేతికతను ప్రదర్శించారన్నదే ఇక్కడి మీమాంసకోవలసిన అంశం. ఎందుచేతనంటే సమస్య పరిష్కారం కావాలన్న, మన ముందున్న ఆకాంక్షలను పక్కకు కాక, అద్భుతమన్న వస్తు స్థితినిబట్టి పరిష్కారం చేయడానికి పూనికి వహించినప్పుడే, ఆ సమస్య పరిష్కార సహకారమై, చివరికి పరిష్కరించబడుతుంది.

ఇప్పుడు అమెరికా అధ్యక్షుడు శ్రీ నిక్సన్ చేసిన ప్రతిపాదనలలో కొత్త ఏమీ లేదన్న వాదాన్ని కమ్యూనిస్టులు వెలువుంచి, వానిని తిరస్కరించడానికి పూనుకున్నారు. కాని అది సరికాదు. పూర్వం ఒక్క వియత్నాంనే దృష్టిలో పెట్టుకుని, పరిష్కారాలు మొదలైనవి ఆలోచింపబడుతూ ఉండేవి. ఆ తర్వాత లావోస్ లోను, కంబోడియాలోనూ ఉత్తర వియత్నాం వైఖరితో ఆ పరిస్థితి మారి ఇండో చైనా అన్న ప్రాంతంలంతా ఈ పరిధిలోనికి వచ్చేసింది. అందు చేతనే, ఈ వ్యవహారాన్ని తుండెములు తుండెములుగా కాక, సమస్తం మీద పరిష్కరించాలనే ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు చెయ్యడం జరిగింది. ఇది కొత్త. ఈ వియత్నాం సమస్య అని చెప్పబడుతున్న సమస్య విషయంలో, ఇది కొత్త పరిస్థితి, ఇది కొత్త ప్రతిపాదనకాదనిఎట్లా అనడం?

శ్రీ నిక్సన్ ప్రతిపాదనలలో సైన్యాల ఉపసంహరణం పరస్పరం జరగాలన్న ప్రాతిపదిక ఉన్నదని కమ్యూనిస్టులు భావిస్తున్నారు. అది నిజం గూడాను. ఇప్పుడు ఇండో-చైనా రాజ్యాలలో లావోసలను, దక్షిణ వియత్నాంలోను, కంబోడియాలోను ఉత్తరవియత్నాం సైన్యాలు ఉన్నాయన్నది నిర్వివాదమైన విషయం అటువంటి సందర్భాలలో ఆ రాజ్యాల నుంచి ఆ సైన్యాలు తొలగకుండా ఇండో చైనా సమస్య అన్నది పరిష్కారం అవుతుంది? ఈ విషయంలో ప్రచారంచేతి. వృథా వాదనలచేత ప్రపంచాన్ని మభ్య పెట్టలాభంలేదు. ఇప్పుడు ఆ రాజ్యాలలో తిష్ఠవేసి ఒకానొక రాజ్యం యొక్క సైన్యం ఉండటం తగును అని ఎవరు అంగీకరిస్తారు? ఒక్క దక్షిణ వియత్నాం విషయంలో తప్ప తక్కిన ఇండో చైనా రాజ్యాల విషయంలో కమ్యూనిస్టులు కూడా అటువంటివాదం చెయ్యలేదు కాని ఉత్తరవియత్నాం సైన్యాలుమాత్రం ఆ రాజ్యాలలో ఉన్నాయని అంతా అంగీకరిస్తూ ఉన్నదే.

దక్షిణ వియత్నాం విషయంలో కూడా కమ్యూనిస్టుల వాదం చరిత్రగతికి విరుద్ధంగా ఉన్నది. జెనీవా ఒప్పందం లోంచి దక్షిణ వియత్నాం, ఉత్తరవియత్నాంలు ఏర్పడ్డాయి ఈ రెండువియత్నాంల ఏకీకరణకు ఆ ఒప్పందంలో కొన్ని పద్ధతులను చెప్పబడినాయి ఆ పద్ధతుల ప్రకారం కాకి బలప్రయోగంచేసి ఏకీకరణను సాధించాలని కమ్యూనిస్టులు తలపెట్టారు ఇదే వియత్నాం సమస్యగా పరిణమించింది. కాబట్టే ఇప్పటికి మెరికా ఉత్తర దక్షిణ రాష్ట్రాల వ్యవస్థాంతరాలను ఉటంకించలాబడలేదు. అది ప్రకారణ అవుతుందిగాని సోవియట్కి మైన వాదం ఎన్నడూ కాదు.

ఇప్పుడు శ్రీ నిక్సన్ ప్రతిపాదనలో ఇటువంటి అన్ని విషయాలను గురించిన్నీ ఆలోచించేందుకు పరిష్కారం చేసుకొనేందుకు అవకాశాలు కుదిర్చబడినాయి. ఒక్క కాలుల విరమణ విషయంలో తప్పితే తక్కిన విషయాలన్నీ ఆలోచనకు తీసుకోవడానికి

EDUCATIONAL

Account Test (Andhra Pradesh) For Special Departmental Tests. Summaries of Previous Years Questions Available. Prospectus Free. Apply Account Test Institute, Egmore, Madras-8.

మద్రాస్ హైకోర్టు

దావా నెం: 6564/1969

వాది అల్లాడి కృష్ణమూర్తి

ప్రతివాదులు: 1) పద్మావతి మరియు స్వామి (2) మద్దూరి మందాడి (3) మద్దూరి వీరరాఘవులు వురఫ్ వీరయ్య 1 మంది 3 ప్రతివాదులకు నోటీసు. విషయం: మతకామూడి గ్రామం, నూతూరు పేట తాలూకా (ఆంధ్ర ప్రదేశ్).

వాది దాఖలు చేసిన పై దావా తేది 21-10-70 IVన జడ్జి యెదుట విచారణకు తీసికొనబడును. ఆ రోజు (తేది 21-10-70 నాడు) ప్రతివాదులు మీరు కోర్టుకు హాజరుగానిచో దావా ఎక్స్‌పార్టీగా తీర్మానింపబడును. వీ. కోదండరామన్ వాది తరపు అడ్వకేటు, మద్రాస్-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్తు & మునిసిపల్ ఇంజనీరింగ్ శాఖ

టిట్ టెండరు నోటీసు

6274/DB/March/70

ఈ క్రింద వివరించిన పనులకు సీలు చేసిన టెండర్లు పేరుగల పరమాలు మరియు కంట్రాక్టర్ల మండి మాపరిం టెండింగ్ ఇంజనీరు, పబ్లిక్ హెల్తు వెస్ట్ వర్కిల్, 1—2—20, గగన్ మహల్ రోడ్, హైదరాబాద్—29 ఆంధ్రప్రదేశ్ వారిచే ఆ పనికి ఎదురుగా చూపబడిన తేదీ నాడు సా.3 గంటలవరకు [ఐ.ఎస్.టి.] అందు కొనబడి, అదే దినము సా 4—00 గంటలకు [ఐ.ఎస్.టి.] తెరువబడును. పని యమున టెండర్ల అధికారంగల ప్రతి విధులు హాజరు కావిన్నబడదు.

మినీపేరు మంచిరియల్ వాటర్ వర్క్సు స్కీము స్టేజి—I క్రింద మంచిరియల్ వద్ద 4.58 మీటర్ల వ్యాసము గల కట్టెక్టింగ్ బావి మరియు పంప హౌసు నిర్మించుట.

కంట్రాక్టు స్వభావము: K-1 ఒప్పందం. డిపాజిట్ చేయవలసిన వర్కెస్సు మనీ రు. 2,742/— [రూపాయలు రెండు వేల ఏడు వందల నలభై రెండు మాత్రం].

మనీ పూర్తి, కావలసిన కాలం: 12 నెలలు.

టెండరు డాకుమెంటు సెట్టు ఖరీదు—ఎస్. టి. తో సహా: రు. 14—95.

టెండరు డాకుమెంట్లు అమ్మకమునకు అయిన తేదీ: 7—10—1970 నుండి టెండరు డాకుమెంట్లకు డబ్బుతో కూడా అందుకొనబడు ఆఖరు తేదీ: [illegible]—10—1970.

టెండర్లు అందుకొనబడు ఆఖరు తేదీ: [illegible]—10—1970.

[1] టెండరు డాకుమెంట్లు, స్పెసిఫికేషనులో పేర్కొనబడిన మాపరిం టెండింగ్ ఇంజనీరు, [పబ్లిక్ హెల్తు వెస్ట్ వర్కిల్, 1—2—20, గగన్ మహల్ రోడ్, హైదరాబాద్—29 [ఏ. ప.] వారి ఆఫీసు నుండి పని దినములలో యెన్నడైనను, పైన తెలిపిన తేదీలోగా పొందవచ్చును.

[2] కంట్రాక్టర్ టెండరు దాఖలు చేయలేక పోయినను, లేక డిపార్టుమెంటు వారిచే టెండరు వాయిదా వేయబడినను, టెండరు డాకుమెంట్లు ఖరీదు వాపసు యివ్వబడదు.

[3] టెండరు డాకుమెంట్లు ఖరీదు ప్రభుత్వ ఖజానాలో చెల్లియుండెనను, లేక స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ నందు మరియు దాని బ్రాంచీలయందు యీ క్రింది ఖాతాకు జమ కట్టవలెను.

"U"—రెమిటెన్సెస్—! రెమిటెన్సెస్" ఖాతా క్రింద ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పబ్లిక్ హెల్తు డివిజన్, నిజామాబాద్, వారి పేరుపై చెల్లించి, పొందిన చలానా దరఖాస్తుతో జత పర్చి పంపవలెను.

[4] వెర్బైస్టు డిపాజిటుమనీ యీ క్రింది ఖాతాకు జమకట్టవలెను.

"ఇటి" డిపాజిట్స్ అండ్ అడ్వాన్సెస్, హెడ్డు 11—డిపాజిట్—సాట్ బేరింగ్ ఇన్‌టరెస్ట్—రెవిన్యూ డిపాజిట్స్—ఎర్నెస్టు మనీ డిపాజిట్" అను ఖాతాకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పబ్లిక్ హెల్తు డివిజన్, నిజామాబాద్, వారి పేరున చెల్లించవలెను.

[5] టెండరు డాక్యుమెంట్లు వేయరు గానే పొందవలెను. వీనిని పోస్టుద్వారా పంపగోరువారు అదనపు ఖర్చు క్రింద రు. 3/— [మూడు రూపాయలు మాత్రం] ప్రభుత్వ ఖజానాలో గాని, లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మరియు దాని బ్రాంచీలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్తు డివిజన్, నిజామాబాద్, వారి పేరు మీద తేదీ వేయబడిన అయిటములో తెలుపబడిన ఖాతాకు జమకట్టి పొందిన చలానా దరఖాస్తుకు జతపర్చవలెను.

మాపరిం టెండింగ్ ఇంజనీరు, [పి. హెచ్] వెస్ట్ వర్కిల్, హైదరాబాదు.

SANGAM QUOTES: DIWALI OFFER!

QUOTES No. 16 Rs. 51,000 Closing Date: 4-11-1970

GIFT SCHEME For EARLIER ENTRIES * Send your entries in earlier date and win ATTRACTIVE GIFTS! Earlier date: 23—10—70

BONUS SCHEME Solve any 5 clues correctly in your 4th entry, and win Rs. 5,000 EASY TO WIN!

TRANSISTOR IN MINI—B Ask for details and FREE literature

SANGAM QUOTES, BOMBAY-9.

Solution in Figures. Q. No. 15:

2—2—1—2—1—2—2—1—1—2—2—1—1—2—2—2—2—1

ఎజంట్లు కావలెను

మా సిల్క్ & మాలు కార్పెట్లు, బెడ్‌షీట్లు, ఎబ్రాయిడరీస్ట్రీలు, కమీషను పద్ధతిపై అర్హతగల పెందులకు ఏజెంట్లు కావలెను. వివరములకు: Free Thirugnanaram's Upham Textiles, Bhavani (Via) Erode (S. I.)

వైద్యము

నస్తి యుందా? డా. నూనీకర్ "ఆంటీ స్పెమర్ పిల్" వాడి చక్కగా మార్చుకుంటి. అనేకులు లాభపడ్డారు. Kamakant Bros., 480 Shanwarpeth, Poona-30 ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

కావలెను

ముత్యమైన ప్రాంతాలలో బాంచీకు నేజర్లు కావలెను. అర్హతలు S.S.L.C. చేతరు. 100-10-150. క్యాష్ సెక్యూరిటీ వివరం. పై [illegible] స్టాంపు చిరునామా (ఆముగల కవరుతో) వ్రాయండి. Popular Finance Trading Corpn, K. V. K. Nagar, Tuticorin-3.

బోర్డింగ్ & లాడ్జింగ్

మద్రాసులో అన్ని వసతులుగల నివాసపు టూరిస్ట్ హోం, బోర్డింగ్ & లాడ్జింగ్, పాల్స్‌రోడ్, ఎగ్మోర్, మద్రాసు—8 నందు సంప్రదించండి. ఫోన్: 84198. ప్రతి గదికి బాత్‌రూంకూడ గలదు. టూరిస్టు మరియు విద్యార్థి బృందములకు ప్రత్యేక వసతులు [illegible]

హోమియోపతి

హోమియోపతి వైద్యము పోస్టుద్వారా నేర్పబడును. ఏమాట ఉన్నతవి. M D H Diploma యివ్వబడును. మంచి భవిష్యత్తు కలదు. ఉచిత ప్రాస్పెక్టుసుకై వెంటనే దరఖాస్తు చేయండి. Premier Homeopathic Medical College 184, Sector 19-A, Chandigarh భారతదేశంలో పెక్కిలి పెద్ద కళాశాల.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సే- ము [illegible]

విశాఖపట్నం పారెస్టు డివిజనులో చేరిన సర్కీపట్నం విజయనగరం రేంజిలలో సి 1971 సంవత్సరములో వెదురు నాటుటకు విత్తే శింపబడిన కూపులు, వంట చెరుకు కూపులన్నీ ఇతర ఎలిసారుము తేదీ: 19-10-70 న మధ్యాహ్నం 2 గంటలకు విశాఖపట్నంలో జిల్లా పారెస్టు ఆఫీసులో విశాఖ జిల్లా పారెస్టు ఆఫీసరుగారిచేగాని, వారిచే నియమింపబడిన ఇతర అధికారిచేగాని బహిరంగముగా వేలం చేయబడును.

వేలముల షరతులు, వివరములకై శ్రీ విశాఖపట్నం జిల్లా పారెస్టు ఆఫీసులో గాని, రాని అనుబంధమైన పారెస్టు రేంజి ఆఫీసులోను, పోస్టుద్వారా లేక, స్వయముగా సంప్రదించవచ్చును.

సం| సి. వేణుగోపాల్,
జిల్లా పారెస్టు ఆఫీసరు, విశాఖపట్నం.

ఎ. షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు స్పెన్సర్ స్ట్రీట్ హౌస్, 4-స్పెన్సర్, సివిస్టినా రోడ్, కలకత్తా-1.

మద్రాస్ / వాగనట్టం / పినాంగ్ / సింగపూరు

S. S. "మెంజిఫారి"

పై నౌక మద్రాస్‌నుండి 11-10-1970 తేదీ సా॥ 4 గంటలకు మూసివేయబడును. నుండి 12. 0.1970 తేదీనన్నూ ప్రయాణమగును.

నౌకలో ఎక్కు సర్వాలు: మద్రాసునుండి 11—10—70 వార్తు స్వేయుందు బాక్, జెక్ మరియు సెలూన్ ప్రయాణీకులు తేది 11—10—70 న॥ 9—00 గంటలకు నౌకలో చేరుకొనగలరు.

ఆదివారం మ॥ 12 గంటలకు పైన వైద్య పరీక్షకు హాజరగు ప్రయాణీకులు, నౌకలో ఎక్కు సౌకర్యములకు అర్హులుగా నమోదు కావలెనని కోరుచున్నాము. కావ ఈ ప్రయాణమునకు అనుమతి పొందకపోవచ్చును.

రవాణా వరకులు 9—10—1970 తేది మ॥ 12 గంటలలోగా చేరవేయవలెను. లేకున్న వరకులు నౌకలో రవాణా చేయుటకు అంగీకరించబడదని గుర్తెరుగవలెనని వారి.

పై నౌక మద్రాసునుండి 11-10-70 తేది సా॥ 4-00 గంటలకు బయలుదేరును. ఇతర వివరములకు టికెట్లను సంప్రదించండి:

టికెట్టు,

కె.పి.వి. షేక్ మహమ్మద్ రౌతర్ & కో
41, లింగిచెట్టి వీధి, మద్రాస్—1.
ఫోన్: 25756 తంతి: 'SHIPINDIA'
(3 Lines)
పండగశాల, వాగనట్టము
ఫోన్: 272 తంతి: 'SHIPINDIA'

కంబోడియా రిపబ్లిక్‌గా అవతరణ

తాత్కాలిక అధ్యక్షుడుగా చెంగ్ హెంగ్

ప్రమాణం: కొత్త రాజ్యాంగం తయారీ

నాంఫేన్, అక్టోబరు 10:

కంబోడియా మొన్న రిపబ్లిక్‌గా అవతరించింది తిమదేశం రిపబ్లిక్‌గా అవతరించినట్లు జిశాధ్యక్షుడు చెంగ్ హెంగ్ ప్రకటించారు.

సైనిక దళాల బందోబస్తుతో రిపబ్లిక్ అవతరణోత్సవం జరిగింది. కంబోడియా ప్రభుత్వం నం దస్ సిహానోక్‌ను పదవీభ్రష్టుని చేసిన తర్వాత రాజధాని పాలనను అంతం చేసి, ఇప్పుడు రిపబ్లిక్‌గా ప్రకటించుకున్నది.

మహావేశ ప్రాంగణంలో బహుద్ధ భిక్షువులు ప్రార్థనలు జరిపారు. ఈ ఉత్సవానికి కంబోడియా జాతీయ శాసన సభ సభ్యులు ప్రభుత్వాధికారులు హాజరైనారు.

రిపబ్లిక్ అధ్యక్షుడు చెంగ్‌హెంగ్, ప్రధాని లాన్‌నాల్ ప్రవేశించగానే సైనికులు 101 తుపాకులు ప్రేల్చి గౌరవ వందనం సమర్పించారు.

ఈ సందర్భంలో 150 వేల మంది కంబోడియన్లు కవాతు జరిపారు. దీనిలో ప్రభుత్వోద్యోగులు, కార్మికులు, విద్యార్థులు, సైనికులు పాల్గొన్నారు.

టి—[illegible] యుద్ధవిమానాలు, జెట్—17 విమానాలు విన్యాసాలు జరిపాయి.

సింగపూర్‌లో భారత రాయబారి ఈ ఉత్సవానకు హాజరు కాలేదు. ఫ్రెంచి రాయబారి కూడ హాజరు కాలేదు. వీరుగాక రష్యా, చెకోస్లావాకియా పోలండ్, యూగోస్లావియా, జర్మనీ దేశాల ప్రతినిధులు కూడా ఈ ఉత్సవానికి హాజరుకాలేదు. హాజరైన వారిలో అమెరికా, బ్రిటన్ రాయబారులు వున్నారు.

కొత్త అధ్యక్షుడిని ఎన్నిక జరిగేవరకు చెంగ్ హెంగ్ తాత్కాలిక అధ్యక్షుడుగా వుంటారు. కొత్త రాజ్యాంగం [illegible] కంబోడియాలో రాచరిక పాలన [illegible] 819లో ప్రారంభమైంది. నాలుగు సిహానోక్‌కు 155 లో సట్టాబిలేజ జరిగింది. సిహానోక్ ప్రస్తుతం పెకింగ్‌లో ప్రవాస ప్రభుత్వం నెలకొల్పారు.

అనంతపురంలో భూమిపై ఆక్రమణ

సదాశివన్ ప్రభృతుల అరెస్టు: విడుదల

అనంతపురం, అక్టోబర్ 10: పాతబస్టీలో గల నాలుగు ఎకరాల స్థలాన్ని ఆక్రమించుకున్న సందర్భంలో కమ్యూనిస్టు మాజీ ఎం. ఎల్. సి. శ్రీ ఐ. సదాశివన్ మరి 40 మందిని నిన్న అరెస్టు చేశారు.

తరువాత వారిని విడుదలచేశారు.

ఆ భూమిని యిళ్ల స్థలాలకు కేటాయిస్తామని పురపాలకసంఘం లోగడ వాగ్దానం చేసినదని, అయితే దానిని అమలుపరచడంలో విఫలమైందని అందువల్ల తాము ఆ భూమిని ఆక్రమించామని శ్రీ సదాశివన్ పేర్కొన్నారు.

తండ్రిని హత్య చేసిన వ్యక్తికి 2 సం॥ శిక్ష

విజయవాడ, అక్టోబరు 10: మే నెలలో యిక్కడ వించిపేటలో హత్యచేసిన నేరస్థునికి బందరు సెషన్సుజడ్జి 2 సంవత్సరాల కటినశిక్ష విధించారు.

11—5—70న ముత్యాల సత్యం అనే వ్యక్తి తన తండ్రి శ్రీ కుమార సింహాచలాన్ని కర్రతో కొట్టిన ఫలితంగా శ్రీ సింహాచలం మరణించారు.

విజయవాడ పట్టణ అప్పటి సి. సి. ఎస్. ఇన్‌స్పెక్టరు శ్రీ పి. నత్యనారాయణ డి. ఎస్.పి. శ్రీ జి. కోటయ్య యీ నేరాన్ని దర్యాప్తు చేశారు. శ్రీ ఎం. శ్రీనివాసరావు ప్రాసిక్యూషన్ వాదన చేశారు.

పురుష రోగికి వైద్యం చేయు నిరాకరించిన లేడీ డాక్టర్

బెంగుళూరు, అక్టోబరు10: ప్రమాదంలో చిక్కుకు గాయపడిన వ్యక్తి పురుషుడు కావటంచేత అతడికి వైద్యం చేయటానికి ఒక లేడీ డాక్టరు నిరాకరించినట్లు మైసూరు ఆరోగ్యమంత్రి శ్రీ వై. రామకృష్ణ నేడు విలేకరులతో ప్రసంగిస్తూ తెలిపారు. ఆరోగిని అస్పత్రికి తీసుకువచ్చినప్పుడు అతడికి విశేషంగా నెత్తురు కారుతున్నదని కూడా మంత్రి చెప్పారు.

రోగుల విషయంలో వైద్యులు ఎంత నిర్లక్ష్యంగా ఉంటున్నారో చెప్పటానికి మంత్రి యీ ఉదాహరణ చెప్పారు. ఆ లేడీ డాక్టర్‌కు తీవ్రమైన హెచ్చరిక చేయబడినట్లు మంత్రి పేర్కొన్నారు.

లాటరీలవల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు అంతగా ఆదాయంలేని పరిస్థితి

బొంబాయి, అక్టోబరు 10: దేశంలని 14 రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించిన లాటరీల నిర్వహణా ఖర్చు పెరిగి పోతున్నది. ఆదనపు వైద్య సదుపాయాలు, విద్యా సదుపాయాలు మొదలైనవాని సమకూర్చడానికి లేదా అభివృద్ధి కార్యక్రమాలకు, ఈ లాటరీల వల్ల చాలా స్వల్ప మొత్తం ఆదాయంగా మిగులుతున్నది.

ఈ సంవత్సరం ఉత్తరప్రదేశ్‌కు లాటరీల వల్ల సేకరించబడే ప్రతి వంద రూపాయలలో 7 రూపాయలు మిగులుతుందని భావించబడుతున్నది. వసూలయ్యే డబ్బులో 93.6 శాతం మొత్తం ఏజంట్ల కమీషన్లు, బహుమతులకు, లాటరీ నిర్వహణకు ఖర్చయిపోతుంది.

వసూలయిన మొత్తం సొమ్ములో మూడవ వంతు ఏజంట్ల కమీషన్ కింద, మరొక మూడవ వంతు కోట్ల మంది లక్షాధికారుల కు అవగా బహుమతులు పొందిన వారికి చెల్లిస్తుంది.

అంటే 30 లేదా 10 శాతం ప్రభుత్వానికి మిగులుతుంది. దీనిలో మంచి ప్రభుత్వం నిర్వహణా ఖర్చులు, ప్రచార ఖర్చుల భరించవలసి ఉంటుంది. మిగిలా మొత్తం మాత్రమే ప్రజా సంక్షేమానికి వినియోగం నిమిత్తం మిగులుతుంది.

రాష్ట్ర ప్రభుత్వాల లాటరీల పరిస్థితి యిలా ఉన్నప్పుడు, లక్షలాది పేద ప్రజానీకాన్ని లాటరీ టికెట్లు కొనేలా ప్రోత్సహించడం సబబేనా?

గుజరాత్ ప్రభుత్వం మినహా అన్నిరాష్ట్ర ప్రభుత్వాలు లాటరీలు నిర్వహిస్తున్నాయి. కొత్త రాష్ట్రమైన నాగభూమి కూడ లాటరీలు నిర్వహించడంలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా లాటరీ నిర్వహించడం పొంగుపట్టుటకీ, లాటరీ నిర్వహణకు ఒక అధికార సంస్థకు అధికారం యివ్వబడింది.

సామాన్య మానవుడు డబ్బు, సాంఘిక శ్రేయస్సు కోసం రాష్ట్ర ఆదాయాన్ని పెంచడానికిగాక, పెక్కు మంది దళారులకు బహుమతులు, గెలుచుకుంటే కొద్ది మందిఅదృష్టవంతులను సంపన్నులను చేయడానికిమాత్రమే ఉపయోగ పడుతున్నదని ఆయా రాష్ట్రాల బడ్జెట్‌లను బట్టి అర్థం అవుతున్నది. ఈ డబ్బుకోసం ఏమాత్రం కష్టపడనివారు, సమాజానికి ఏ విధంగాను తిరిగి సహాయపడడానికి వారికి గాని వాటంగా యీ బహుమతులు వల్ల సాంఘిక అసమానతలు ఉద్రిక్తతలు పెరగడం మాత్రమే సంభవిస్తున్నది.

లాటరీ టికెట్లు అమ్మకం వల్ల సమాయే మొత్తంలో ప్రధానమైన భాగం అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగం పడకుండావున్న యీ స్థితిలో, భారత్ వంటి వర్తమాన దేశంలో అత్యధిగా సంపన్నులంకావాలన్న దురాశ వాతావరణాన్ని సృష్టించడం ఆరోగ్యకరమేనా అన్నది గమనించదగ్గ తెలుస్తున్నది.

ఈ విధాని మొత్తం 14 రాష్ట్రాలకు లాటరీల వల్ల 36.1[illegible] కోట్ల రూపాయలు ఆదాయం రాగలని అంచనా వేయబడింది. క్రింటట సంవత్సరం- 8.36 కోట్ల రూపాయల ఆదాయంవచ్చింది.

ఇందులో మొత్తం 14 రాష్ట్రాల నికరాదాయం 16.58 కోట్ల రూపాయలు వుంటుంది.

ఆయా రాష్ట్రాల బడ్జెట్‌లో యివ్వబడిన వివరాలు బట్టిచూస్తే మహారాష్ట్రకు అత్యధిక నికరాదాయం 4.05 కోట్ల రూపాయలు గత విధాని లాటరీ 4.48 కోట్ల ఉన్నది ఉండగలదని తెలుస్తున్నది. తర్వాతి స్థానంలో వున్న తమిళనాడు నికరాదాయం 3.85 కోట్ల రూపాయలు (గత విధాని లాటరీ 4.16 కోట్లు) ఉండగలదని తెలుస్తున్నది.

పులిగడ్డ అక్విడెక్టు పెంపుదల అవశ్యకత

విజయవాడ, అక్టోబర్ 10: దివిసీమలో రిజిస్టర్డు ఆయకట్టు పెరిగిన కారణంగా పులిగడ్డ అక్విడెక్టులను అందరు అగమట్టుగ నీరు సరఫరా చేయనిలేగేందుకు అవసరమయినట్టు పెంపుదల కార్యక్రమం నిర్వహించవలసిందిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ మండలి వెంకట కృష్ణారావు నవతేదీ మధ్యాహ్నం పులిగడ్డలో పబ్లిక్‌వర్క్సు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీయరు శ్రీ ఎవి. రాఘవరాజుకు ఒక మెమోరాండం సమర్పించారు.

పులిగడ్డ అక్విడెక్టు 42 వేల యకరాల భూమికి నీరు సరఫరా చేయడానికి మాత్రమే సంకల్పింపబడిందని అయితే ప్రస్తుతం దివితాలూకాలో ఆయకట్టు విస్తీర్ణం 64 వేల యకరాలకు పెరిగిందని శ్రీ కృష్ణారావు పేర్కొన్నారు.

దివిసీమలోని పెద్దని, చిన్నని, మధ్యతరగతిని అన్ని 65 మురుగు కాలువలున్నాయని, నీటివున్నటి వెంటనే మరమ్మత్తులు నిర్వహించి అవోత్పత్తి పడిపోకుండా చూడాల్సిందిగా ఆయన కోరారు.

ప్రత్యేక సదుపాయం!

సరకు ఉన్నంత వరకే

60 పైసల ఖరీదైన అందమైన ప్లాస్టిక్ గ్లాసు 10 పైసలకు మాత్రమే మీకు ఇప్పుడు ఈ డబ్బాలో లభిస్తుంది.

Cadbury's Bournvita

Bournvita

Ideal food drink for strength and vigour

450g net

ప్రతి డబ్బాలో ఇదివరకు ఉన్నంత బోర్నవిటా (450 గ్రా. నికరం) ఉంటుంది.

శక్తి, ఉత్సాహం మరియు రుచికోసం—క్యాడబరీస్ బోర్నవిటా

Bensons

మీ సుఖ సంపదలకు మంత్రం "బంగారం లాంటి పంట, బంగారం లాంటి పంట కోసం పుష్కలంగా నీరు, మరి పుష్కలంగా నీటి కోసం ....

క్రాంప్టన్ పంపు, క్రాంప్టన్ మోటారు, క్రాంప్టన్ స్టార్టరు, యింకా స్విచ్ ఫ్యూజ్"

ఎ.బి. పంపు

మీ హొంలో ఎ.బి. పంపుగాని లేక క్రాంప్టన్ మోనోబ్లాక్ పంపుగాని—యీ రెంటిలో ఏది అవసరమైతే అది—బిగించే ఏర్పాటు చెయ్యండి. ఎల్లవేళలా, ఎంత కావలిస్తే అంత నీటిని ధారాళంగా తీసుకోండి. పుష్కలమైన నీటివల్ల పుష్కలంగా పంట పండుతుంది. మీ చేతికి భాగ్యం చిక్కుతుంది. మీ యిల్లునుండి సంపదలతో కళకళలాడుతుంది.

మోనో బ్లాక్ పంపు

క్లాస్ ఈ మోటారు

క్రాంప్టన్ పంపుతో బాటు క్రాంప్టన్ వారి క్లాస్ 'ఈ' మోటారు గనక బిగిస్తే, యింక వేరే చెప్పాలా? ఎందువల్ల నంటే, క్రాంప్టన్ మోటారు సాంకేతికంగా పరోత్కృష్టమైనది. మరి ముఖ్యంగా మీ అవసరాల్ని దృష్టిలో వుంచుకుని తయారు చేయబడ్డ క్రాంప్టన్ మోటారు మీ భాగ్య వికాసానికి ప్రతీక.

రైరక్ట్ ఆన్ లైన్ స్టార్టరు

మీ మోటారు ఏమాత్రం చెడిపోకుండా, ఎల్లవేళలా ఆర్భాటంగా లేకుండా నడవటం కోసం క్రాంప్టన్ స్టార్టరని మించినది లేదు. కేవలం క్రాంప్టన్ స్టార్టరులో మాత్రమే సింగిల్ ఫేజింగ్ ప్రివెంటర్ అమర్చబడి ఉండటం వల్ల, ఒక తీగలో మంచి విద్యుత్తు ప్రవహించటం ఆగిపోవటం తటస్థించినప్పుడు, యిది మోటారును ఆపివేస్తుంది. మోటారు కాలి పోకుండా ఉంటుంది. ఒక్క మాటలో చెప్పాలంటే, క్రాంప్టన్ స్టార్టర్ మోటారును కాపాడగల రక్షకుడి లాంటిది. 5 హార్స్ పవర్ మోటారు వరకూ క్రాంప్టన్ డైరక్ట్ ఆన్ లైన్ స్టార్టరు. 5 మంచి 15 హార్స్ పవర్ మోటారు వరకూ క్రాంప్టన్ స్టార్ డెల్టా స్టార్టర్ తీసుకోండి.

స్టార్ డెల్టా స్టార్టరు

స్విచ్ ఫ్యూజ్

విద్యుత్ ప్రవాహపు పొరుదలలో హెచ్చు తగ్గులు ఉండనే ఉంటాయి. విలువైన మీ స్టార్టరు, మోటారు, పంపు యొక్క పూర్తి రక్షణ కోసం క్రాంప్టన్ స్విచ్ ఫ్యూజ్‌నే వాడండి.

క్రాంప్టన్ వారు తయారుచేసే విద్యుత్ పరికరాలు, క్రాంప్టన్ వారికిగల ఎన్నో సంవత్సరాల అనుభవానికి, అసమానమైన సాంకేతిక నైపుణ్యానికి సమానాలు. పూర్తి సమాచారం కోసం, మీ దగ్గరలో నున్న క్రాంప్టన్ విక్రేత దగ్గరకు ఒక్కసారి వెళ్ళండి. అతడు మీకు అన్నివేళలా, అన్ని విధాలుగా సహాయ పడటానికి సిద్ధంగా ఉంటాడు.

Crompton Greaves LIMITED

మీ సుఖ సంపదలకు ఓ మంత్రం క్రాంప్టన్ విద్యుత్ యంత్రం

ULKA-CG-68 TL

క్రాంటన్ గ్రీవ్స్ లిమి, 2538, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్—3. బొంబాయి మ్యూనుయల్ బిల్డింగ్, ఎన్.ఎస్.సి. బోస్‌రోడ్, మద్రాసు—1. ఆథరైజ్డ్ డీలర్సు: సీమియర్ ఇంజినీరింగ్ కార్పొరేషన్. 183/184, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్., ఆంధ్రప్రదేశ్ అండ్ కర్ణ, దుర్గాభవన్, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్, జనరల్ ఇంజినీరింగ్‌కో, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్, మధు ఇంజినీరింగ్ కో., 5/ 212. మున్సిపల్ బిల్డింగ్స్, బస్టాండు కర్నూలు. కృష్ణ ఎలెక్ట్రికల్‌స్టోర్స్, స్టేషన్‌రోడ్ నిజామాబాద్ ఆయు ఇంజినీరింగ్ అండ్ ఎలెక్ట్రికల్ కో, జె.పి.ఎస్. రోడ్, వరంగల్, లతా ఇంజినీరింగ్ కో., మెట్టపల్లి., కరీంనగర్‌జిల్లా. వలమచు కొండయ్య, ఉస్మాన్‌గంజ, కరీంనగర్, సాగర్ ఏజన్సీస్, బస్టాండు సమీపమున, నిర్మల్ (ఆదిలాబాజిల్లా)., ఈశ్వరలాల్ బ్రదర్స్ ఎం.జి. రోడ్ ఆదిలాబాదు, ఉమ ఇంజినీరింగ్ కో., మున్సిపల్ సెంటర్‌రోడ్, అదోని, కిరణ్ ఇంజినీరింగ్‌కో., రాజాపాలారిస్ట్రీట్, విజయవాడ, శివరామ్ ఇంజినీరింగ్ కార్పొరేషన్. ఎనికెపాడు, విజయవాడ—5., విజయవాడ వాల్, కార్పొరేషన్. బ్రోకర్ బజార్ [illegible]యూరు. సర్మా ఎలెక్ట్రికల్స్, మవర్‌పేట్ స్టేషన్‌రోడ్, ఏలూరు, కీపక్ ఎలెక్ట్రిక్స్. హైరోడ్, రాజమండ్రి., సుందరరాజులు అండ్ కో., గాంధినగర్, నెల్లూరు యునైటెడ్ ఎలెక్ట్రికల్ కో., ఆంధ్రరత్నారోడ్, పీరాం., లక్ష్మి ఆటో ఇంజినీరింగ్ కో., (స్టేషన్ రోడ్). తాడేపల్లిగూడెం, పద్మజ ఏజన్సీస్, 6—ఎ నేతాజీరోడ్, తిరుపతి. పట్నూరి కమర్షియల్ సిండికేట్, పర్లాయ్ స్ట్రీట్, కాకినాడ, న్యూ మంత్రా ఇంజినీరింగ్ కో., ఎర్రబాలుచెట్టి స్ట్రీట్, మద్రాస్—1., ఎ.జి. పద్మనాభదాస్ అండ్ కో., 51 కెన్నెస్‌రోడ్, మదరాస్—15. మనోహర్ బదర్స్ ఎర్రబాలుచెట్టి స్ట్రీట్ మద్రాసు—1, ఆల్ ఇండియా ఎలెక్ట్రికల్స్, 40, ఎర్రబాలుచెట్టి స్ట్రీట్, మదరాసు—1. నేషనల్ ఇంజినీరింగ్‌కో., (ఎం.) ప్రయివేట్ లిమిటెడ్, ఆంధ్రమేన్షన్ బిల్డింగ్ 272/273 అంగప్పనాయకన్ స్ట్రీట్, మద్రాస్, డైమండ్ ఇంజినీరింగ్‌కో., రేఎర్రబాలుచెట్టి స్ట్రీట్, మద్రాసు—1.

సూరూ...సురూ! నీకు ప్రమోషన్ వచ్చిందిగా! పార్టీ ఎప్పుడు?

పార్టీ పట్టు బ్రదర్!... శ్రీదేవి సినిమా కాకి తీసుకొని వెళ్ళు! అందులో కారు—కాబులీలు చూస్తే వాటు! పది పార్టీలతో సమానం!!...

శీఘ్రగతిని సాంఘిక, ఆర్థిక విప్లవ సాధనకు కృషి

ప్రధాని ఇందిరా గాంధి ప్రకటన: లేనిచో సాయుధ విప్లవం తప్పదని హెచ్చరిక

న్యూఢిల్లీ అక్టోబరు 10:

ప్రజాస్వామ్య పద్ధతులద్వారా సహేతుకమైం వ్యవధిలో సాంఘిక-ఆర్థిక విప్లవాన్ని తీసుకురానిచో దేశంలో దౌర్జన్యపూరితమైం విప్లవం పెలరేగగలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న హెచ్చరించారు.

నిన్న సాయంత్రం ఇక్కడ రామ్‌నివాస్ మైదానంలో లక్షమంది పోజరయిన బహిరంగ సభలోను పార్టీ కార్యకర్తల సభలోను, అజ్మీర్‌లో బహిరంగ సభలోను శ్రీమతి గాంధి ప్రసంగించారు.

భారతప్రజలు తమ హక్కులను గుర్తించారని, సాంఘిక— ఆర్థిక అసమానతలు తగ్గించాలన్న లక్ష్యం వెరవేర్పడంలో ఏ ప్రభుత్వమైనా జాప్యం చేస్తే, వారు సహించబోరని ఆమె అన్నారు.

సహేతుకమైన కాల వ్యవధిలో మార్పులు తీసుకురావడంలో ప్రజాస్వామ్య, రాజ్యాంగ బద్ధమైన పద్ధతులు విఫలమైతే, భూసంస్కరణలు అమలుజరుపకపోవడం వట్ల పశ్చిమబెంగాల్‌లో తమ అసంతృప్తి వ్యక్తం చేసిన విధంగా, ప్రజలు కట్టాన్ని తమ చేతులలోకి తీసుకొనగలరని ప్రధాని హెచ్చరించారు.

వ్యవసాయక, పారిశ్రామికోత్పత్తిని గణిస్తున్న స్థాయిలో పెంపొందించి, సంపదను అందరికీ సమానంగా పంపిణీ చేసినప్పుడే దేశం స్వావలంబన వంతో, పటిష్టంగా ఉండగలదని శ్రీమతి గాంధి అన్నారు.

దేశంలో అధికసంఖ్యాకులైన ప్రజలు బీదవారుగా, వెనుకబడినవారుగా ఉంటే దేశం పటిష్టంగా ఉండజాలదని ఆమె అన్నారు.

గత సంవత్సరం కాంగ్రెసుపార్టీలో ఏర్పడిన చీలికకు దారి తీసిన పరిస్థితులను గురించి మూడు సభలలోనూ శ్రీమతి గాంధి వివరించారు. గతాన్ని తరచడం కంటే ముందుకు చూసి దేశాన్ని పటిష్టవంతం, సౌభాగ్యవంతం చేయడానికిగాను కష్టించి, సమైక్యంతో ప్రజలు కృషిచేయాలని ఆమె ఉద్బోధించారు.

తాను దేశాన్ని కమ్యూనిజం వైపు తీసుకొనిపోవుచున్నానన్న ఆరోపణలను శ్రీమతి గాంధి ఖండిస్తూ, ఈ ఆరోపణ నిరాధారమైనదని, అవిభక్త కాంగ్రెసు ఆమోదించిన దశసూత్ర కార్యక్రమాన్ని మాత్రమే తాను అమలు జరుపుతున్నానని అన్నారు.

కేరళలో సి.పి.ఐ., ముస్లింలీగ్‌లతో తమ పార్టీ ఎన్నికల సర్దుబాటు చేసుకోవడాన్ని ఆమె సమర్థించారు. ఎన్నికలలో మార్క్సిస్టుల విజయాన్ని నిరోధించడానికి ఇది అవసరమైనదన్నారు. మార్క్సిస్టుపార్టీ విధానాలు, ప్రకటనలు దేశానికి ప్రమాదకరమని, అందువలన తాము కుదుర్చుకొన్న ఎన్నికల సర్దుబాట్లు దేశ శ్రేయస్సు దృష్ట్యా చేసుకున్నవని ఆమె అన్నారు.

కమ్యూనిజంవైపు మొగ్గుతున్నట్టు తనపై ఆరోపిస్తున్న సంస్థా కాంగ్రెసు, దివర్గస్థ వర్గాలలోపైనే తమకు విశ్వాసం కలదని బహిరంగంగా చెబుతున్న మార్క్సిస్టులతో సర్దుబాట్లు చేసుకుంటున్నదని ఆమె అన్నారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ప్రధానమంత్రికి స్వాగతం చెబుతూ, బ్యాంకు జాతీయకరణతో సహా ప్రధాని తీసుకున్న చర్యలన్నీ సక్రమమైనవని అన్నారు.

సైనికులకు ప్రత్యేక సహాయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 10: సాయుధదళాల సిబ్బందికి వెంటనే ప్రత్యేక సహాయం మంజూరు చేస్తూ ప్రభుత్వం ప్రకటన చేసింది. గత నెల 1 వ తేదీనుంచి ఈ ఉత్తర్వు అమలులోకి వస్తుంది.

ప్రభుత్వోద్యోగులందరికీ ప్రకటించిన తాత్కాలిక సహాయానికి అదనంగా ఈ సహాయం ప్రకటించబడింది. దీర్ఘకాలం క్లిష్ట పరిస్థితులలో సాయుధ దళాలు పని చేస్తున్న కారణంగా ఈ అదనపుసహాయం అందజేయాలని నిర్ణయించబడింది. వేతనపు వ్యవస్థపై మూడవ వేతన సంఘం సమీక్షకు లోబడి ఈ తాత్కాలిక సహాయం మంజూరు చేయబడింది.

అధికారుల కింది వర్గమైన సైనికులు, నావికులు, వైమానికులు గల వైమానిక దళ సభ్యులకు నెలకు నాలుగురూపాయలు చెందారు. దీనివల్ల ఏటా 5 కోట్ల రూపాయలు అదనపు ఖర్చు అవుతుంది.

బందరులో అరెస్టులు

హత్య, హత్యాప్రయత్నాల కేసులో

బందరు, అక్టోబరు 10: ఈ నెల 14న జరిగిన హత్య, హత్యాప్రయత్నం నేరాల కేసుల్లో ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు పోలీసువారు తెలిపారు.

ఆ రోజున జానీ, గవూర్‌లపై దాడి చేయటం, జానీ అనుచరితో చనిపోవటం, గవూర్‌ను అనుచరితో చేర్చటం జరిగింది. ఈ కేసులో బొర్రా సుబ్బారావు (ముటా నాయకుడు) మాగంటివాగేశ్వరరావు, కోకా మల్లిఖార్జునరావు తరిమి నానిబాబు, నిరీక్షణరావు (గొల్లపాలెం), రాము అనే వారిని 15 రోజులు రిమాండుకు శనివారం పంపారు.

అదే రోజు ఉదయం తాలూకా పోలీసు స్టేషనువద్ద సత్యం అనే అబ్దుల్‌రహిమాన్‌పై అత్యాచారం జరిపిన కేసులో ఆ వాడే బొర్రా సాంబారావు అనే నాగేశ్వరరావును తాతా వీరభద్రరావు, అబ్దుల్ రహిమాన్‌లను అరెస్టు చేసి జుడీషియల్ కస్టడీలో వుంచారు. (స్వ.వి.)

దారిద్ర్యనిర్మూలనకు శాయశక్తులా కృషి: దేశప్రజలకు ప్రధాని విజ్ఞప్తి

అజ్మీర్, అక్టోబర్ 10: దారిద్ర్య నిర్మూలనకు కృషి చేయవలసినదని, సాంఘిక, ఆర్థిక వ్యత్యాసాలను తగ్గించడం ద్వారా స్వాతంత్ర్యాన్ని ప్రజలకందరికీ ప్రయోజనకరమైనదిగా చేయవలసిందని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి విజ్ఞప్తి చేశారు.

పటేల్ మైదానంలో నిన్న జరిగిన బహిరంగ సభలో శ్రీమతి గాంధి మాట్లాడుతూ దేశ ప్రజలలో అత్యధిక భాగం పేదలుగాను, వెనుకబడినవారుగాను ఉన్నప్పుడు దేశం పటిష్టంగా ఉండదన్నారు. ఒక గొలుసు గట్టితనం దాని బలహీనమైన లింకు పైనే నిర్ణయించడం జరుగుతుంది.

మందుబొండగా ఉన్నప్పటికీ స్త్రీలు, పురుషులు, పిల్లలు అధిక సంఖ్యాకులు సభకు పోజరయ్యారు. ప్రధాని మాట్లాడిన 36 నిమిషాలపేపు మధ్య మధ్య హర్షధ్వానాలు చేశారు.

సోషలిజం ఉచ్చరించినంతలో ఫలితాలనిచ్చే మేజిక్ నినాదం కాదనీ, ఒక్క ప్రభుత్వ సంస్థల ద్వారానేకాక, ప్రజలందరి కృషి ద్వారాను మాత్రమే సాంఘిక, ఆర్థిక అభివృద్ధి సాధన సాధ్యమన్నారు. ప్రజలకు స్వాతంత్ర్యం కొన్ని హక్కులను ఇవ్వడంతోపాటు, దేశాభివృద్ధికి కృతనిశ్చయంతో కృషి చేసే కర్తవ్యాన్ని కూడా ఇచ్చిందన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో ఉత్పత్తి బాగా పెరిగింది కాని, దానితో దేశ జనాభాకూడా పెరిగిందనీ, సాంఘిక అసమానత్వం, కోరికలు లేని నవ సమాజ నిర్మాణానికి ఇంకా ఎంతో కృషి చేయవలసి ఉన్నదనీ ప్రధాని అన్నారు.

కాంగ్రెసులో చీలికకు దోవ తీసిన పరిస్థితులను ప్రస్తావించి, వారేమి చెప్పినా ఉన్నది ఒకే ఒక కాంగ్రెసు అనీ, అది తాము ఉన్న కాంగ్రెసు అనీ అన్నారు. ఎవరు ఏమి చేశారు, ఏమిచెప్పారనే పాత సంగతులు పట్టించుకోక, ముందు చూపుతో కష్టించి కృషి చేద్దామనీ, భవిష్యత్తు మనదే అనీ ప్రధాని చెప్పినప్పుడు సభికులు హర్షధ్వానాలు చేశారు.

పదవి కోసం ప్రాకులాడే తత్వం తమది కాదనీ, ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమనీ అన్నారు. తాము ఎన్నుకున్న మార్గాన ప్రజలు ముందుకు వెడుతున్నారనీ, ప్రధాని ఎవరయినా సంబంధం లేదనీ అన్నారు.

ప్రజలు ఉత్తమ జీవన విధానం విషయంలో తమ హక్కులకు పోరాడుతున్నారనీ, ఇది హర్షణీయమనీ, తమ హక్కులు, అవసరాలను గురించి ప్రజలు మేల్కొనినపుడే ముందుకు పోగలరనీ అన్నారు.

ధనవంతులు తమకు కాంగ్రెసు వ్యతిరేకమని భావించడానికి కారణాలు ఏమీ కలిగించడం లేదనీ, వారికి తన్న ధనం అంతటినీ ఎవరూ తీసుకోరనీ, కాని ఇంకా ఎంతో మిగులు ఉన్నా, పన్నుల రూపంలో కొద్ది సొమ్ము చెల్లించడానికి నిరాకరిస్తే అది వేరు విషయమని ప్రధాని అన్నారు.

పశ్చిమాసియాపై చర్చలు: అమెరికా ఉపసంహరణ

ఈజిప్టు అధికార్ల విస్మయం

కైరో, అక్టోబర్ 10: పశ్చిమాసియా క్లిష్ట పరిస్థితిపై జరుగుతున్న వాలుగు అగ్ర రాజ్యాల చర్చలనుంచి అమెరికా ఉపసంహరించుకొనడం పట్ల ఇక్కడిఅధికారవర్గాల వారు విస్మయాన్ని, విచారాన్ని వ్యక్తంచేశారు.

తన శాంతి ప్రతిపాదనలను అమలు చేయడం పట్ల అమెరికా చిత్తశుద్ధితో లేదని చెప్పడానికి యిది నిదర్శనమని అధికారవర్గాల వారు అన్నారు.

గుంటూరు ప్రాంతమందలి మూత్రరోగులకు శుభవార్త!
అన్నం తంచడం నిషేధం లేదు!
డయాబిటీస్ (మూత్రరోగం) నయం చేయుటలో భారతదేశ మంతటా వంశపారంపర్య వైద్యుడిగా పొందిన శ్రీ ఎస్. ఎం. కాద్రి గుంటూరులో కొద్ది రోజు లుమాత్రమేక్యాంపు చేస్తున్నారు. కొద్ది మోతాదులోనే గుణం కనుపించగల ఈ మహత్తర విధానమునకు పొందే ఈ సువర్ణావకాశాన్ని వెచ్చుకుని, మీతన జీవితమును పొందండి. ఎస్. ఎం. కాద్రి
ఆదివారంతో మరో సంప్రదించు వేళలు
ఉ: 9 నుండి మ. 1 గం.
సా: 4 నుండి 7 రా. గం. వరకు.
హోటల్ శంకర్
బ్రాడీపేట, గుంటూరు.
ఫోన్ : 21946.
ఎస్. ఎస్. పిసా, మేనేజరు. H.O. హైదరాబాద్.

కృతజ్ఞత
"శ్రీ కనకదుర్గ మహిమ" భక్తిప్రధాన మహోజ్వల చిత్రం మూడింగ్ జయప్రదంగా పూర్తి చేసిన సందర్భాన శ్రీ నిడమర్తి సత్యంగార్కి, అప్టిడోర్ షూటింగ్‌లో మాకు సహకరించిన తిరుపతి పోలీస్ శాఖవార్కి, చిత్ర సాంకేతిక నిపుణులకు, నటీనటులకు, కళాభిమానులకు, మా శ్రేయోభిలాషులకు, ఫిలిమ్ అభిమాన సంఘాలవారికి, మమ్ములను ప్రోత్సహిస్తూవున్న పత్రికలవార్కి ఈ దసరాశుభసమయాన మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెల్పుకొనుచున్నాము.
శ్రీ ప్రభు పిక్చర్స్,
ఫిలిమ్ నిర్మాతలు, మద్రాసు-24.

తప్పక చూడండి!
గోల్డ్ కలర్
నెలరు 4 ఆటలు
నెల్లూరు-విజయమహాల్

ఒక తీగె వలికింది!
నిజాన్ని చెప్పింది!!
అందరి మోసాలు
బట్టబయలుచేసింది!
ఎవరి మోసాలు ఎల్లాగైట
పడ్డాయో
చూడండి!
యాంగర్
మనోజ్‌కుమార్
నూతన్
తిరుపతి చిత్రం
ఏలూరు - రంగమహాల్

నేడే చూడండి!
ఈదిగువ కేంద్రములలో!
విజయవాడ శ్రీరామా
విశాఖపట్నం చిత్రాలయ
గుంటూరు కృష్ణాపిక్చర్‌ప్యాలెస్
రాజమండ్రి జయశ్రీ
నెల్లూరు వినాయక్
కాకినాడ మెజిస్టిక్
తెనాలి గెయిటీ
ఏలూరు పాండురంగా
విజయనగరం న్యూపూర్ణా
భీమవరం ఎస్.ఆర్.కె.పాండురంగా
గుడివాడ బాలాజీ
తాడేపల్లిగూడెం కలంగిచిత్రమందిర్
మచిలీపట్నం మినరావ్
చీరాల శాంతి
తణుకు శ్రీవెంకటేశ్వర
అనకాపల్లి రమణాపిక్చర్‌ప్యాలెస్
తిరుపతి పళని
చిత్తూరు పుమాల
కర్నూలు శ్రీసాయిబాబా
హైదరాబాద్ దీపక్‌కమల్
సికింద్రాబాద్ స్టారడైజ్ (AIR యథా)
వరంగల్ సరోజ్
NAVRANG
నటరాజన్ పిక్చర్స్
పురస్కారం
సంగీతం: కె.విశ్వనాథన్
పవరిని నమ్మాలి
శ్రీ శ్రీ శ్రీ ముత్యాల సుబ్బయ్య పెద్దయ్యగారి

ఇంతింతై వటుడింతయై...
అన్నట్లు (గా), ఆంధ్ర ప్రజల
అభిమానాకాశంలో
దిన దినప్రవర్ధమానుడై
పెరుగుతూ పెరుగుతున్న
బాలాజి
ఒక్కడు
లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్
బాలాజి కథ
కథ మరియు దర్శకత్వం: పెంకటరమణ కెమెరా: సెల్వరాజ్ సంగీతం: మహాదేవన్
నిర్మాత: నిడమర్తి పద్మరాజు దర్శకుడు: బాబ్రీ లక్ష్మీధివిన్
LAKSHMI

కర్నూలు
ఆటో కార్పొరేషన్
పార్క్ రోడ్, కర్నూలు (ఎ.పి.)
కర్నూలు, అనంతపురం, కడప జిల్లాలకు ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ వారా అగ్రికల్చరల్ పంపు సెట్లకు మెయిన్ డీలర్లుగా నియమించబడినట్టు ప్రకటించడానికి సంతసిస్తున్నారు.
మెక్కానికల్ ఇంటర్నేషనల్ రి. 275 ఒక్కటే అతి శక్తివంతమైన ఇంజనితో ప్రత్యేకంగా తయారు చేయబడింది.
అటువంటి అత్యవసరమైన అనేక రకాల వ్యవసాయ పరికరాలను తయారు చేస్తున్నది.
ఇప్పటికన్నా 40 లక్షలకు పైగా ట్రాక్టర్లు తయారుచేసి ప్రపంచమంతటిలోనూ వ్యవసాయ పరికరాల ఉత్పత్తిదారులలో అతి పెద్ద సంస్థగా పేరుగాంచిన ఇంటర్నేషనల్ హార్వెస్టర్ కంపెనీ సాంకేతిక సహకారంతో అటువంటి పరికరాలను ఉత్పత్తి చేస్తున్నది.
VSK/KA-1
అధునాతనమైన పద్ధతులలో సర్వీసు సౌకర్యాలు కలవు

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Audhra Patrika Press, Gandhinagar Vijayawada-3 Editor: S. Sambha Prasad. Phone: Vijayawada 5667 & 5226